
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 13, జూలై 2025 | 16 పేజీలు


## భూభారతిలో తప్పిదాలకు తావు లేకుండా సమస్యలను పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ హను మంత రావు

16వ పేజీలో..

# వేతనాల కోసం.. ఎదురుచూపులు



- మూడు మాసాలుగా అందని వేతనాలు
- పని భారంతో ఇబ్బందులు
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 314 మంది టెక్నికల్ అసిస్టెంట్లు, 1161 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు
- భారంగా పరిణమించిన కుటుంబ పోషణ
- ఆందోళనలు చేపట్టినా కొరవడిన స్పందన
- వేతనాల మంజూరుకు డిమాండ్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

నెలవారీగా వేతనాలు వస్తేనే కుటుంబాలు గడవడం కష్టంగా ఉంది. పట్టణాల్లో నివసిస్తూ ఉద్యోగాలపై ఆధారపడి కుటుంబాలను పోషించుకున్న వారికి నెలవారీగా వేతనాలు రాకపోతే ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయో అర్థం అవుతుంది. నెలకు 30 నుంచి 40 వేల రూపాయల వరకు వేతనము వస్తేనే కుటుంబాలు గడవడం అంతంత మాత్రం. కొన్ని సందర్భాల్లో అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కూరగాయలు, సరుకులు, పిల్లల చదువులకు సంబంధించి ఫీజులు విపరీతంగా పెరిగిన సంగతి తెలిసిందే. మార్కెట్లో ఏది కొనాలన్నా ధరలు అందుబాటులో లేవు. తీవ్ర ఆర్థిక భారం పడుతుంది. వాస్తవంగా నెలకు 15వేల నుంచి 20వేల రూపా యల వేతనాలు తీసుకునే ఉద్యోగుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. వచ్చే వేతనాలు సరిపోక నెలవారీగా చెల్లిం చకపోవ డంతో అప్పులు చేయక తప్పడం లేదు. కుటుంబాలు గడవడం ఇబ్బందిగా మారింది.



2 లో..

ఈ క్రమంలోనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు మూడు మాసాలుగా వేతనాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ పథకం కింద గ్రామాల్లో ఎన్నో పనులు చేపడుతున్నారు. ఉదయాన్నే పనుల వద్దకు వెళ్లి పర్యవేక్షణ చేస్తున్నారు. కూలీల హాజరు శాతం, పనుల ప్రగతి, వివరాలను యాప్ లో నమోదు చేయటము, సంబంధిత ఉన్నతాధికారులకు నివేదికలు పంపటము తదితర పనులను ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు చూస్తారు. క్షేత్రస్థాయిలో పలు ఇబ్బందులను అధిగమిస్తూ

## మహిళా సంఘాలకు కాసుల వర్షం

- హర్షాదికేతనం వ్యక్తం చేస్తున్న మహిళా సంఘాలు..
- లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతున్న వడ్డీలేని రుణాలు



భువనగిరి, ప్రభాతవార్త

గత నాలుగేళ్లుగా వడ్డీలేని రుణాలకు ఎగనామం పెడితే ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ మహిళా సంఘాలకు కాసు వర్షం కురిపిస్తుంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు బ్యాంకు లింకేజి రుణాలను పొంది వాయిదాల ప్రకారం తిరిగి బ్యాంకులకు రుణాలు చెల్లించిన సమభావన సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణం అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం నిధుల వర్షం కురిపిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. డిసెంబర్ 2023 నుంచి మార్చి 2024 వరకు మహిళా సంఘాలకు చెల్లించాల్సి న వడ్డీలేని రుణాలకు వివరాలు 2 పేజీల్లో...




## మరిన్ని నిధులు తెచ్చి ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేస్తాం..

- బీసీ సంక్షేమ వసతిగృహాలు, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలకు స్థల సేకరణ చేయాలి : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- భవన నిర్మాణానికి నిధులు విడుదల చేస్తాం : మంత్రి పొన్నం ప్రభాకర్
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి .. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



2వ పేజీలో..

నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార

అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ వసతిగృహాలు, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలకు స్థల సేకరణ చేస్తే భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టల్ల భవనాల నిర్మాణానికి జిల్లాల వారీగా సల సేకరణ చేసి ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# వేతనాలకోసం.. ఎదురుచూపులు

**(మొదటి పేజీ తరువాయి..)**

విధులను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మూడు మాసాలుగా వారికి వేతనాలు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి వేతనాలు బకాయి పడ్డాయి. జూలై రెండవ వారం వచ్చినప్పటికీ నేటికీ వేతనాలు చెల్లించకపోవడంతో వారు నానా అవస్థలు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వము ఆధీనంలో ఈ పథకము నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. ఎంతోమంది కూలీలకు ఉపాధి కలుగుతుంది. పనులు లేని సమయంలో ఉపాధి పనులకు వెళ్లి వేతనాలు పొందుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఉపాధి పథకంలో పని చేసే సాంకేతిక సహాయకులకు నెలకు 20వేల నుంచి 45 వేల వరకు వేతనాలు చెల్లిస్తున్నారు. వారి సర్వీసును బట్టి వేతనాలు చెల్లిస్తున్నారు. క్షేత్ర సహాయకులకు నెలకు రూ. 12,140 రూపాయలు వేతనం ప్రభుత్వం చెల్లిస్తుంది. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు 486 గ్రామాలు ఉన్నాయి. 78 మంది టెక్నికల్ అసిస్టెంట్లు 340 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలు 31 మండలాలు ఉన్నాయి. 146 మంది టెక్నికల్ అసిస్టెంట్లు 461 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు , 17 మండలాలు ఉన్నాయి. 60 మంది టెక్నికల్ అసిస్టెంట్లు 360 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారు. మూడు మాసాలుగా వేతనాలు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో విధులను నిర్వహిస్తున్న తమకు నెలవారీగా వేతనాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొలతల ప్రకారము పనులను పంచాయతీ కార్యదర్శి క్షేత్రస్థాయి సిబ్బంది సీనియర్ మేట్లకు అప్పగించాలి. గ్రామాల్లో చేపట్టిన పనులకు మేట్లు ఇచ్చిన కొలతలు సరిగా ఉన్నాయా లేవా తనిఖీ చేయాలి. గ్రామ సభలో గుర్తించిన రైతులు దరఖాస్తు చేసుకున్న పనులను సాంకేతిక సహాయకులు కంప్యూటర్లలో నమోదు చేయించాలి. చెక్కు మెజర్మెంట్ను జూనియర్ ఇంజనీర్ కు అందజేయాలి. ప్రతి వారము చివరలో పనుల్లో కొలతలు మస్టర్లలో నమోదు చేయాలి. ఎం బి పుస్తకంలో నమోదు చేసి ఇంజనీర్ కన్సల్టెన్సీ కి అందజేయాలి. ఎప్పటికప్పుడు పనులను గుర్తించి కూలీలతో సమర్థవంతంగా నిర్వహించేలా చూడాలి. అంతేకాకుండా మరికొన్ని విధులు వీరు నిర్వహిస్తున్నారు. చెట్ల పెంపకము, నర్సరీల నిర్వహణ, వన మహోత్సవాలను నిర్వహించాలి. ప్రస్తుతము వన మహోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు. నర్సరీలలో పెంచిన మొక్కలను గ్రామాలలో నాటించే ఏర్పాట్లు చేయడంతో పాటు మొక్కల సంరక్షణ చర్యలు కూడా ఉపాధి సిబ్బంది చూసుకోవాలి. మొక్కలకు చుట్టూ ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేయాలి. నర్సరీలలో పెంచే మొక్కల విషయంలో ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ తగిన సూచనలు సలహాలు ఇస్తున్నారు. ఇది ఇలా ఉండగా నూతనంగా గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయగా క్షేత్ర సహాయకులను నియమించలేదు. సదరు గ్రామాల బాధ్యతలను ఉన్న క్షేత్ర సహాయకులకు అప్పగించడంతో పని భారం అవుతుంది. రోజు రెండు మూడు గ్రామాలు సందర్శించి జరుగుతున్న పనులను పర్యవేక్షించాలంటే వారికి ఇబ్బంది కలుగుతుంది. కొత్తగా క్షేత్ర సహాయకులను నియమించడం లేదు. పని భారమైనప్పటికీ విధులను నిర్వహిస్తున్న తమకు నెలవారీగా వేతనాలు చెల్లించకపోవడం కుటుంబ పోషణ భారం అవుతుందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులైంది. తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించడం, పుస్తకాలు కొనుగోలు చేయాలన్న, ఫీజులు చెల్లించాలన్న పైసలు లేకపోవడంతో ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే వేతనాలు మంజూరు చేయించాలని కోరుతున్నారు.

# మహిళా సంఘాలకు కాసుల వర్షం కురిపించిన సర్కార్

**(మొదటి పేజీ తరువాయి..)**

సంబంధించిన నిధులను విడుదల చేస్తూ పచ్చజెండా ఊపింది. ఇందులో భాగంగా భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 4378 మహిళా సంఘాలకు రూ.3,07,53, 272లు, ఆలేరు నియోజకవర్గంలో 5468 సంఘాలకు రూ.4,62,66,319లు, తుంగతుర్తి నియోజకవర్గంలో 603 సంఘాలకు గాను రూ.39,35,641, మునుగోడు నియోజకవర్గంలో 1952 సంఘాలకు గాను రూ.1,62,23,550, నకిరేకల్ నియోజకవర్గంలో 1076 మహిళా సంఘాలకు గాను రూ.88,27,981ల చొప్పున మొత్తం యాదాద్రి భువనగిరి జిల్లాలో 13477 సంఘాలకు గాను రూ.10,60,6763లను సంబంధిత మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి మహిళా సంఘాలు ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేసేందుకు పెండింగ్లో ఉన్న వడ్డీలేని రుణాలకు సంబంధించిన ఆరు నెలల బకాయి నిధులను ఇటీవల విడుదల చేసింది. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల్లో భాగంగా మహిళా సంఘాల అభ్యున్నతికి ప్రాధాన్యత కల్పిస్తుంది. ఈ నెల 7 నుంచి 9వ వరకు జిల్లా పరిధిలోని గ్రామాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సాధించిన ప్రగతిపై ప్రత్యేక సమావేశాలను నిర్వహించి రానున్న రోజుల్లో మరింత ముందుకు పోయేలా ప్రత్యేక ప్రణాళికలను రూపొందించారు. నేటి నుంచి ఈ నెల 16వ తేదీ వరకు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహాన్ని వివరిస్తూ ఉత్సవాలను నిర్వహించే కార్యక్రమాలను పూర్తి చేశారు. ఇందిరా మహిళా శక్తి లక్ష్యాలు, కిషోరా బాలికలు, దివ్యాంగులతో కొత్త సంఘాల ఏర్పాటు, ఆర్థిక చేయూత, వ్యవసాయ ఆధారిత జీవనోపాదుల పనులను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక స్వాలంభన దిశగా అడుగులు వేస్తున్న విజయాలను ఈ సంబరాల్లో ప్రధానంగా ప్రతిభ కనపర్చనున్నారు.

**లబ్ధిదారుల ఖాతాల్లోకి బకాయి నిధులు జమ : డ్వామా పిడి నాగిరెడ్డి**

మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను వాయిదాలు మీరకుండా తిరిగి బ్యాంకులకు రుణాలు చెల్లించిన సంఘాలకు చెల్లించాల్సిన నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి తెలిపారు. ఏప్రిల్ 2024 నుంచి అక్టోబర్ 2024 వరకు మహిళా సంఘాలకు చెల్లించాల్సిన రూ.3014.17 లక్షల నిధులను లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. గత ఏడాది ఏప్రిల్ మాసం నుంచి అక్టోబర్ మాసం వరకు జిల్లా పరిధిలో 12687 మహిళా సంఘాలకు నిధులు విడుదల అయ్యాయన్నారు. అందులో భువనగిరి నియోజవర్గంలో 3941 సంఘాలకు రూ. 928.89 లక్షలు, ఆలేరు నియోజవకర్గంలో 5281 సంఘాలకు గాను రూ.1277.30 లక్షలు, తుంగతుర్తి నియోజవర్గంలో 655 సంఘాలకు గాను రూ.118.36 లక్షలు, మునుగోడులో 1819 సంఘాలకు గాను రూ.451.24 లక్షలు, నకిరేకల్ నియోజవర్గంలో 991 సంఘాలకు గాను రూ.238.38 లక్షల చొప్పున మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన తెలిపారు.

# మరిన్ని నిధులు తెచ్చి ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేస్తాం..

**బీసీ సంక్షేమ వసతిగృహాలు, మహాత్మ జ్యోతీబాపూలే పాఠశాలకు స్థల సేకరణ చేయాలి ..**

**భవన నిర్మాణానికి నిధులు విడుదల చేస్తాం .. బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ..**

**రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ..**

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి .. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త జూలై 12:** అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ వసతిగృహాలు, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలకు స్థల సేకరణ చేస్తే భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టల్ల భవనాల నిర్మాణానికి జిల్లాల వారీగా సల సేకరణ చేసి ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నల్గొండ జిల్లాలో 32 బి సి సంక్షేమ పాఠశాలలు,కళాశాలలు, సంక్షేమ వసతి గృహాలు ఉండగా సుమారు 30 అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయని, వీటన్నిటికి పక్కా భవనాలు నిర్మించేందుకు వెంటనే స్థలాలు చూసి ప్రతిపాదనలు పంపించాలన్నారు. కులవృత్తులను కాపాడటంలో భాగంగా ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల ఈత చెట్లు, 5 లక్షల తాటి చెట్లను నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామని, అలాగే కాటమయ్య రక్షణ కిట్లను ఉమ్మడి నల్గొండ జిల్లాలో వీలైనంత ఎక్కువ మందికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని , ఉమ్మడి నల్గొండ జిల్లాకు మరో 10 వేల రక్షణ కిట్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రహదారి భద్రతలో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇదివరకే నల్గొండ దృష్టి పేరుపై మంచి కార్యక్రమాలు నిర్వహించారని, వీటిని వీటిని కొనసాగిస్తూ, అన్ని పాఠశాలలు ,కళాశాలల్లో రోడ్డు భద్రత క్లబ్బులను ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి విద్యార్థుల్లో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కింద 195 కోట్ల మంది మహిళలు 6500 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణం చేశారని తెలిపారు.ఆర్టీసీలో 3035 కొత్త ఉద్యోగాలు ఇవ్వామని, హైదరాబాదులో కాలుష్యం తగ్గించేందుకుగాను ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నామని, త్వరలోనే 2,800 బస్సులు హైదరాబాద్లో తిరిగే ఏర్పాటు చేస్తున్నామని, నల్గొండ జిల్లాకు 77 ఈవి బస్సులను మంజూరు చేయగా, శనివారం సుమారు 40 బస్సులను ప్రారంభించడం జరిగిందని, మంత్రి వెల్లడించారు. నిజాం కాలం నాటి నార్కెట్పల్లి బస్ డిపోను దత్తత తీసుకొని డిపోకు పూర్వ వైభవం తీసుకొస్తామని, వారం, పది రోజుల్లో రూటింగ్ ను సెట్ చేస్తామని, నార్కెట్పల్లి డిపోలో బస్సులను మూడింతలు పెంచి వారసత్వ సంపాదన కాపాడుతామని హామీ ఇచ్చారు. రానున్న కాలంలో పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ లో ఎలక్ట్రిక్ వాహనాల పద్ధతిని అమలు చేయనున్నామని, అలాగే ఎలక్ట్రిక్ వాహనాలు కొన్నవారికి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేదని చెప్పారు. రోడ్డు భద్రతలో భాగంగా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే శాశ్వతంగా డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే నిర్ణయం తీసుకొనున్నామని, ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ లు చేయనున్నామని చెప్పారు. జిల్లా అటవీశాఖ, డిఆర్డిఒ, బీసీ సంక్షేమ శాఖలు సంయుక్తంగా ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఈత, తాటివనాలను పెంచాలని తెలిపారు.



రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్గొండ ,మిర్యాలగూడ, నార్కెట్పల్లి బస్సులను పెంచాలని, బీసీ సంక్షేమ హాస్టల్లు, భవనాల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ,నకిరేకల్ బస్ డిపోను పటిష్ఠం చేయాలని కోరారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేసేలా చూడాలని, ముఖ్యంగా ప్రజలలో అవగాహనా కల్పించేందుకు వేగం కన్నా ప్రాణముఖ్యం అనే నినాదాలను ప్రతి వాహనం వెనుక తప్పనిసరిగా రాయించాలని ,డ్రైవింగ్ లైసెన్సులను ఇచ్చే సమయంలో కఠినంగా ఉండాలని ,తప్పనిసరిగా వ్యక్తులు లేకుండా లైసెన్స్ ఇవ్వవద్దని, దండు మల్కాపూర్ లోని ఫిట్నెస్ సెంటర్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని, మన ఊరు మనబడి కింద చేపట్టిన పాఠశాల ,సంక్షేమ వసతి గృహాలను పూర్తిచేసి వినియోగం లోకి తేవాలని, అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ బీసీ సంక్షేమ హాస్టల్ భవనాలు, ప్రభుత్వ భవనాలను ఇవ్వాలని, దీనివలన అద్దె బాధ తప్పుతుందని అన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కొందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ డిగ్రీ కళాశాల భవనమార్పాలని, బీసీ సంక్షేమ హాస్టల్ కు మరమ్మతులు చేయించాలని, తన నియోజకవర్గం లోని కొన్ని రూట్ లకు కొత్త బస్సులను మంజూరు చేయాలని కోరారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో పాత రోడ్లలోని పలు బస్సులను రద్దు చేయడం జరిగిందని ,వాటన్నిటిని పునరుద్ధరించాలని, మిర్యాలగూడలోని బీసీ సంక్షేమ హాస్టల్ ను మార్చాలని కోరారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ నకిరే కల్ నియోజకవర్గం బస్సులుపెంచాలని, ముంబై బస్సును పునరుద్ధరించాలని, అలాగే చిట్యాల బస్సు పునరుద్ధరించాలని, కేతేపల్లి మండలం మూసి గురుకుల పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తిచేయాలని కోరారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ రవాణా, బీసీ సంక్షేమ వసతి గృహాల విషయంలో జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు . జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లాలో ఆరు రాష్ట్ర రహదారులు, ఒక జాతీయ రహదారి ఉందని, రహదారి భద్రతలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించామని, మారుమూల ప్రాంతాలకు ప్రత్యేక రూట్లను ఏర్పాటు చేయనున్నామని, ఈ సంవత్సరం ఈత ప్లాంటేషన్ పై ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తున్నామని, కొన్ని హాస్టల్లు 80!! పూర్తయ్యాయని, నిధులు లేమివల్ల ఆగిపోయాయని, వాటికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ బస్సుల నిర్వహణ ,కాటమయ్య రక్షణ కిట్లు ,బీసీ సంక్షేమ వసతి గృహాలు, మహాత్మ జ్యోతిబా పాఠశాలల పై వివరించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ రహదారి భద్రతపై తెలియజేయగా, జిల్లా ట్రాన్స్పోర్ట్ ఉప కమిషనర్ వాణి తమ శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలను తెలియజేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రవాణా శాఖ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్, జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. అంతకుముందు మంత్రులు, శాసనమండలి చైర్మన్, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ కార్యాలయావరణంలో వనమహోత్సవం కింద మొక్కలను నాటారు.

# ప్రతి పేదవానికి గూడు అందించాలనేదే లక్ష్యం: ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



*హాలియా, ప్రభాతవార్త, జూలై 12:*

ప్రతి పేదవానికి గూడు అందించాలనేదే మా నాన్న జానారెడ్డి కల అని అందులో భాగంగానే గత 40 సంవత్సరాల నుంచి పేద ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని వారి కళ సహకారం అవుతుందని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శనివారం అనుముల మండలం హజారి గూడెం గ్రామంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ సాగర్ నియోజక వర్గాన్ని విద్యా, వైద్యం, సంక్షేమంలో ముందుఉంచడానికి నిరంతరం శ్రమిస్తున్నామని ఇప్పటికే నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు అయ్యాయని మరికొన్ని ఇండ్లు కూడా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ మేరకు రానున్నాయని వాటిని కూడా అర్హులైన మిగతా నిరుపేదలకు పంపిణీ చేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించినా పేదలను నిరక్ష్ యం చేశారని ఒక్క ఇంటిని కూడా ఇవ్వలేకపోయారని విమర్శించారు. కాంగ్రెస్ పాలన పూర్తి పారదర్శకతతో అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఇక్కడ పట్టాలు పంపిణీ చేసిన స్థలంలో నా పేరుకు బదులుగా మా నాన్నగారు అయిన జానారెడ్డి పేరును పెట్టాలని సూచించారు. ఇక్కడ ఉన్న ప్రకృతి వనానికూడా తొలగించి నట్లయితే మరో 30 ఇండ్లకు కూడా పట్టాలి ఇవ్వవచ్చుని దానిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని త్వరలో ఆ పని కూడా పూర్తవుతుదని మరోచోట ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. అనంతరం లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ రఘు, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు కుందూరు వెంకటరెడ్డి, కలసాని చంద్రశేఖర్ ఎడవల్లి నరేందర్ రెడ్డి, రావుల రాంబాబు, మజారుద్దీన్, గౌని రాజా రమేష్ యాదవ్, పెద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రావుల శ్రీనివాస్, మట్టారెడ్డి, చిరంజీవి, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ఉత్పత్తుల సంస్థలకు పిఎన్బీ తోడ్పాటు

### హాలియాలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభించిన ఈడీ పరమశివం



**హాలియా ప్రభాతవార్త జులై 12** వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల సంస్థలకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎప్పుడు అండగా ఉంటుందని వ్యవసాయ అభివృద్ధి కోసం తమ బ్యాంకు సేవలు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం పరమశివం అన్నారు. హాలియాలో నూతనంగా ఏర్పాటు చేసిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ హాలియా శాఖను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయం, గ్రామీణాభి వృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ దేశవ్యాప్తంగా తమ బ్యాంకు సేవలను విస్తరిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్త మెగా అగ్రి అవుట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 200 బ్రాంచ్ ల కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని వివరించారు. అవుట్ రీచ్ విధానంలో భాగంగా స్వయం సహాయక బృందాలు రైస్ మిల్ ఫైనాన్సింగ్ కిసాన్ క్రెడిట్ కార్డులు అగ్రి గోల్డ్ లోన్లు చిరు వ్యాపారులకు రుణ సదుపాయం తదితర కార్యకలాపాలు విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 25 చెక్కులను సుమారు రూ.50 కోట్లకు పైగా విలువక చేసిన 25 చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ జోనల్ ప్రధాన అధికారులు సునీల్ కుమార్, చుగ్, జోనల్ హెడ్ లాలా లజపతిరాయ్ సర్కిల్ హెడ్ అరవింద్ కల్రా, ఆల్ ఇండియా పంజాబ్ నేషనల్ బ్యాంక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. వెంకన్న వైస్ ప్రెసిడెంట్ నాని కిషోర్ జిల్లా రైస్ మిల్లర్స్ గౌరవాధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి వీరమల్ల శ్రీనివాస్, తీగల తిలక్ పోశం వెంకట్ రెడ్డి పలువురు జోనల్ అధికారులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

# సాగర్ సందర్శించిన సెకటేరియట్ సెక్షన్ ఆఫీసర్స్

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త..జులై 12 :*





పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం సందర్శించారు. సెక్రటేరియట్ లో విధుల నిర్వహణలో ఎప్పుడూ బిజీ బిజీగా ఉండే వివిధ శాఖలకు చెందిన మహిళ సెక్షన్ ఆఫీసర్స్ శనివారం సెలవు దినం కావడంతో నాగార్జునసాగర్ ను సందర్శించారు. దీనిలో భాగంగా నాగార్జునసాగర్ లోని నాగార్జునకొండ మ్యూజియం, బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధ వనములో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన పంచశీల శాలువాలతో వీరిని సత్కరించారు. ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర బుద్ధవనం వివరాలతో కూడిన వీడియో చిత్రాన్ని వీక్షి ంప చేశారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ ప్రాజెక్టు వివరాలను, నాగార్జునకొండ మ్యూజియం,, బుద్ధవనం చారిత్రక విశేషాలను వివరించారు. వీటితోపాటు ప్రోటోకాల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ దండా శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

*హాలియా, ప్రభాతవార్త, జూలై 12:*

అనుముల మండలం వీర్లగడ్డ తండాలో నూతన గ్రామపంచాయతీ భవనానికి గాను 20 లక్షల రూపాయలు మంజూరు కాగా అట్టి పనులకు శనివారం సాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన తండాలలో కూడా మౌలిక వసతులు కల్పినకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని అందులో భాగంగానే గ్రామపంచాయతీ భవనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా అక్కడ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి త్వరీతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులతో ముచ్చటించారు. కార్యక్రమంలో నాయకులు కొందూ రు వెంకటరెడ్డి, గౌని రాజా రమేష్ యాదవ్, బాలునాయక్, నాగేందర్, అన్వర్దీన్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## ముడిఫామ్ ఆయిల్ అమ్ముతున్న నిందితులు అరెస్టు

*ప్రభాత వార్త కేతేపల్లి జూలై 12*



చీకటి గూడెం గ్రామ శివారు హెచ్పి పెట్రోల్ బంక్ ఎదురుగా గత కొంతకాలంగా ట్యాంకర్ డ్రైవర్ల వద్ద తక్కువ ధరకు ముడి ఫాం ఆయిల్ ని కొనుగోలు చేసి అట్టి ఆయిల్ ను హైదరాబాద్ పరిసర ప్రాంతంలో లో ఎక్కువ ధరకు అమ్ముతూ ప్రజలను మోసం చేస్తున్నటువంటి చీకటి గూడెం గ్రామానికి చెందిన కిరణ్ తండ్రి వెంకన్న వయసు 33 సంవత్సరములు కులం ముదిరాజ్ అదే గ్రామానికి చెందిన కోట భాస్కర్ తండ్రి కృష్ణయ్య, వయసు 58, కులం పెరిక అనే ఇద్దరి మీద కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 12 డ్రమ్ముల కల్తీ ఆయిల్ ఒక టాటా గూడ్స్ వాహనాన్ని సీజ్ చేసి కేసు దర్యాప్తు చేసినారు సబ్ ఇన్స్పెక్టర్ ఉప్పల సతీష్ కేతేపల్లి ప్రెస్ మీట్ లో తెలియజేశారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుని మృతి

*కోదాడ, జూలై 12, ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తు చెరువులో పడి ఈత రాకపోవడంతో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెంది గుగ్గిళ్ళ కరుణాకర్ ( 33) ఫోటోగ్రాఫర్ గా జీవనం కొనసాగిస్తున్నా డన్నారు. అతనికి ఏడు సంవత్సరాల క్రితం వివాహం అయినది. వివాహం అయిన కొద్ది రోజులకే భార్య భర్తల మధ్య మనస్పర్థలు వచ్చి విడాకులు తీసుకున్నారు. కరుణాకర్ తన తల్లి తండ్రి వద్ద ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో బహిర్భూమికి అని ఇంటి నుండి బయలుదేరి కాపుగల్లు గ్రామ శివారులో ఉన్న కొండలమ్మ చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి ఈతరాక మృతి చెందినట్లు తెలిపారు. శనివారం చెరువులో శవం గుర్తించినట్టు తెలిపారు. మృతుడి తండ్రి గుగ్గిల నరసింహారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఏఎస్ఐ మల్లయ్య తెలిపారు.

## మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఎదుట మున్సిపల్ కార్మికుడి ఆత్మ హత్యాయత్నం

### మద్యం మత్తులో పెట్రోల్ పోసుకొని బెదిరించే యత్నం చేసిన వ్యక్తి

### గతంలో మున్సిపాలిటీలో పనిచేస్తున్న సమయంలో కూడా ఇదే తీరు

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 12 :** నల్లగొండ పట్టణంలోని వీటి కాలనీలో ఉన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద మాజీ మున్సిపల్ కార్మికుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. నల్లగొండ పట్టణంలో మంత్రి కోమటిరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినందుకు రాగా తనను అకారణంగా మున్సిపల్ విధుల నుంచి తొలగించారని ఆరోపిస్తూ నల్గొండ పట్టణానికి చెందిన కరుణాకర్ అనే వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకుని ప్రయత్నం చేశాడు. వెంటనే గమనించిన పోలీసులు కార్యకర్తలు కరుణాకర్ ను అడ్డుకొని అక్కడి నుంచి పంపించారు. క్రమతమైన పోలీసులు వెంటనే కరుణాకర్ ను మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద అదుపులోకి తీసుకుని నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. గతంలో మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న సమయంలో కూడా కరుణాకర్ మద్యం సేవించి అధికారులను ఇబ్బందులకు గురిచేయడంతో తొలగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. నల్లగొండ టూ టౌన్ ఎస్ఐ ఎర్ర సైదులు కర్ణాకర్ కుటుంబ సభ్యులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. కరుణాకర్ ఇంటి వద్ద సైతం మద్యం సేవించి కుటుంబ సభ్యులు ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు విచారణలో తేలగా మరోసారి అలా చేయవద్దని మందలించి వదిలేసినట్లు తెలిసింది.

## విద్యుత్ అంతరాయం

*అనంతగిరి జులై 12 ప్రభాత వార్త:*

మండల పరిధిలోని గొండ్రియాల త్రిపుర వరకు గ్రామాల్లో వ్యవసాయ మోటార్లకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ అధికారి సీతారాం ప్రకటన ద్వారా తెలిపారు. చనుపల్లి గొండ్యాల సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కెవి దెర్ల మీద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం జరుగుతుందని ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. రైతులు విద్యుత్ అధికారులు సహకరించాలని చెట్ల కొమ్మలు తొలగించినంతరం విద్యుత్ సరఫరా కొనసాగుతుందని తెలిపారు.

## గంజాయి తాగినా విక్రయించినా కఠిన చర్యలు తప్పవు: ఎస్ఐ

*మునగాల జులై 12 ప్రభాతవార్త*

గంజాయిని తాగినా, విక్రయించినా కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గంజాయిని తాగి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల బారిన పడితే నేరాలు చేస్తారని వాటి నియంత్రణకు పోలీసులకు సహకరించాలన్నారు. గంజాయి మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు.పాశ్చాత్య దేశాల సంస్కృతి మన దేశంలో విచ్చలవిడిగా సాంకేతిక రంగం ద్వారా వారి దురాలవాట్లను మనకు రుద్దే ప్రయ త్నం చేస్తున్నారని అన్నారు. మంచిని తీసుకుని చెడును వదిలేయాలని సూచించారు. యువత చదువు, క్రీడలు తప్పా ఇంకో ఆలోచన దరికి చేర నీయొద్దన్నారు.యువత గంజాయి మత్తులో జీవితాలు నాశనం చేసుకుని కుటుంబాలకు శోకం మిగిల్చవద్దని సూచించారు.

### వికలాంగుల మహాగర్జను విజయవంతం చేయాలి

*మునగాల జులై 12 ప్రభాతవార్త*



వికలాంగుల మహా గర్జన ను విజయవంతం చేయాలని వికలాంగుల జిల్లా అధికార ప్రతి నిధి పేరెల్లి. బాబు కోరారు ఈనెల 14న జివి మాల్ లో జరిగే వికలాంగుల మహాగర్జనకు వికలాంగులు ఐక్యంగా తరలిరావాలన్నారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే పోరాటానికి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ పక్షాన సంపూర్ణ మద్దతును తెలపాలన్నారు. ఈ నెల 14న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సుకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు కార్యకర్తలు చేయూత పెన్షన్ దారులైన వృద్ధులు వితంతువులు వికలాంగులు బీడీ కార్మికులు గీతా కార్మికులు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## చేయూత పించన్లపై మాట తప్పిన రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెబుతాం

*అనంతగిరి జులై 12 ప్రభాత వార్త:*



బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి చేయూత పించన్లపై మాట తప్పిన రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెబుతాం కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదని భారత వికలాంగుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గద్దె రాజేష్ అన్నారు. వాయిలసింగారంలో జరిగిన సంఘం సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచుతానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాటతప్పిందన్నారు.వికలాంగులతో పాటు వృద్ధులు,వితంతువులు,ఒంటరి మహిళలు,గీత కార్మికుల పెన్షన్ రూ.4 వేల వరకు పెంచుతామని మోసపూరిత హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా పట్టించుకున్న నాథుడే లేరని అన్నారు. స్థానిక సంస్థలు,మరి ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే పోరాటానికి సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 14న సూర్యాపేట జిల్లాలో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సుకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు కార్యకర్తలు మరియు చేయూత పెన్షన్ దారులైన వృద్ధులు వితంతువులు వికలాంగులు బీడీ కార్మికులు గీతా కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చింతసతీష్,భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు,సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి రావి స్నేహలత చౌదరి,మహాజన సోషలిస్టు పార్టీ అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు ఆకారపు కొండలు,వికలాంగుల సంఘం నాయకురాలు లక్ష్మి మ తదితరులు పాల్గొన్నారు

## విజయవంతం చేయాలి

*నడిగూడెం, జులై 12, ప్రభాతవార్త:*

రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కె. రామ చంద్రరావు ఈనెల 14న సూర్యాపేట జిల్లా పర్యటనకు వస్తున్నందున విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా జిల్లాకు వస్తున్నందున పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం పలకాలని మండల బిజెపి అధ్యక్షుడు బండారు వీరబాబు కోరారు. ఆయన నాయకత్వంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి మెజార్టీ సర్పంచులు, ఎంపిటీసీ స్థానాలను గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇచ్చిన హామీ నిలుపుకున్న ప్రభుత్వం

*నడిగూడెం, జులై 12, ప్రభాతవార్త:*

బీసీలకు 42!! రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసేలా క్యాబినెట్ ఆమోదించటం హర్షనీయమని ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీ నిలుపుకుందని రామచంద్రాపురం సింగిల్ విండో చైర్మన్ గోసుల రాజేష్, కాంగ్రెస్ నాయకులు ముక్క బిక్షపతి, సోమయ్య అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు ఎక్కువ శాతం మంది పోటీ చేసే అవకాశం కలుగుతుందని తద్వారా ప్రజాసేవ చేసే అవకాశం దొరుకుతుంది అన్నారు. 42!! రిజర్వేషన్లు కల్పించే ఘనత కాంగ్రెస్కు దక్కుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ ప్రభుత్వము ప్రజా ఆదరణ పొందుతుంది అన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటనను విజయవంతం చేయాలి



*కోదాడ జులై 12 , ప్రభాతవార్త:*

ఈనెల 14వ తేదీన రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పర్యటించనున్న సందర్భంగా వారి పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వ రరావు, జిల్లా ప్రభారీ రాజమోళి పిలుపునిచ్చారు. శనివారం పార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 14న ఎన్ రామచంద్ర రావు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియామకం అయిన తర్వాత మొదటిసారి వారి సొంత ప్రాంతం అయిన సూర్యాపేట జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా నాయకులు కార్యకర్తలు. ప్రతి పోలింగ్ బూత్ నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తరలివచ్చి రాష్ట్ర అధ్యక్షుని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, రాష్ట్ర నాయకులు కనగాల వెంకటరామయ్య, నూనె సులోచన, కడియం రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, హనుమంతరావు, ఒరుగంటి కిట్టు, జిల్లా జనార్దన్ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు

### పద్మకు తెలుగు వెలుగు సాహితీ వేదిక పురస్కారం.

*కోదాడ, జులై 12, ప్రభాతవార్త:*



పట్టణంలోని బాలాజీ నగర్ ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహ సంక్షేమ అధికారిగా విధులు నిర్వహిస్తున్న వంగపల్లి పద్మ కు భారతరత్న పీవీ నరసింహారావు తెలుగు వెలుగు సాహితీ వేదిక పురస్కారం వరించింది. శనివారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభ కళావేదికలో పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ జయంతి ఉత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సాహితీ వేదిక వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు పోలోజు రాజకుమార్ చార్యులు చేతులమీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. గత పది సంవత్సరాలుగా ఉద్యోగ, సామాజిక సేవా రంగంలో చేస్తున్న కృషిని గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక సంస్థ తనకు ఈ అవార్డును అందించినట్లు పద్మ తెలిపారు. కాగా పురస్కారం రావడం పట్ల పట్టణ ప్రముఖులు, సహ ఉద్యోగులు అభినందనలు తెలిపారు.





## నిస్వార్థ కమ్యూనిస్టు యోధుడు నారాయణరావు



*నడిగూడెం, జులై 12, ప్రభాతవార్త:*

చిలుకూరు మండల కేంద్రానికి చెందిన సిపిఐ నేత , తెలంగాణ సాయుధ పోరాట యోధుడు , విప్లవ ధీరుడు, నిస్వార్థ కమ్యూనిస్టు యోధుడు దొడ్డ నారాయణరావు మృతి చాలా బాధాకరమని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. శనివారం నారాయణరావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ, దొడ్డ నారాయణ రావు నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడ్డ మహోన్నతమైన వ్యక్తి అని 1940 వ దశాబ్దంలో నిజాం నవాబు కు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు , పోరాట పటిమగల వీరుడు , సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు ఉమ్మడి నల్గొండ జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి , చిలుకూరు మాజీ ఎంపీపీ దొడ్డ నారాయణరావు ప్రజాసేవకే జీవితం అంకితం చేసిన వ్యక్తి నారాయణరావు అని అన్నారు మండల అభివృద్ధిలో నారాయణరావు పాత్ర కీలకమన్నారు . గ్రామ సర్పంచిగా, ఎంపీపీగా ,సింగిల్ విండో చైర్మన్ గా, నల్లగొండ జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టి , పదవులకు వన్నె తీసుకొచ్చారని గుర్తు చేశారు . ఆయన ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని , ఆయన జీవితకాలం కొనసాగించిన పోరాట పటిమను ఆదర్శంగా చేసుకొని నేటి యువతీ యువకులు , కమ్యూనిస్టు యోధులు నాయకులు , ఆయన ఆశయాలను కొనసాగించాలని , ఆత్మకు శాంతి కలగాలని , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సంతాప సానుభూతిని తెలియజేసినారు.

## కోఆర్డినేటర్ల నియామకం

*నడిగూడెం, జులై 12, ప్రభాతవార్త:*

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారిత డిజిటల్ టెక్నాలజీ విస్తరణకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఇద్దరు జిల్లా కోఆర్డినేటర్లను నియమిస్తూ ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సివిక్స్ లెక్చరర్ కొల్లు శ్రీనివాస్, నాన్ టీచింగ్ విభాగం నుంచి నేరేడుచర్ల జూనియర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ భూక్య అన్వేష్ ను నియమించారు. వారిని కళాశాల ప్రిన్సిపల్ విజయ నాయక్, లెక్చరర్లు అభినందించారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, జులై 12, ప్రభాతవార్త:*

సదరం సర్టిఫికేట్ ఉండి జులై 2025 లో గడువు ముగిసిన వారు సమీపంలోని మీ సేవ కేంద్రం, కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే స్వయంగా పిడబ్ల్యుడి లాగిన్ లో రెన్యువల్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని డి ఆర్ డి ఏ అధికారులు తెలిపారు. సదరం క్యాంపు నిర్వహించే తేదీని దరఖాస్తుదారులకు మెసేజ్ ద్వారా తెలియపరచనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కొత్తగా యూ డి ఐ డి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకునేవారు ఎప్పుడైనా మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వీరికి కూడా సీరియల్ నెంబర్ ఆధారంగా క్యాంపు తేదీని నిర్ణయించి మెసేజ్ పంపనున్నట్లు తెలిపారు.

## విరాళంగా బియ్యం అందజేత

*నడిగూడెం, జులై 12, ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన నడిగూడెం కు చెందిన పల్లపు నరసమ్మ మృతి చెందడంతో ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో శనివారము మృతురాలు కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, నాయకులు బియ్యాన్ని అందజేసిన అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీకి నిజమైన కార్యకర్తలే అండ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు నాగేశ్వరరావు, దేవరంగుల వీరన్న, శ్రీను, రాంబాబు, గోపాల్, జయపాల్, వెంకటేష్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో భువనగిరి వాసవి క్లబ్ సేవలు



మాజీ అధ్యక్షులు పసుపునూరి మనోహర్, చందా మహేందర్, మంచికంటి రవి కుమార్, మంచాల ఋషికేష్, చింత రవి, గార్లపాటి నాగరాజు, వాస నర్సింగ్, బచ్చు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ జూలై 12 ప్రభాత వా౦

జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి తన అధికార పర్యటనలో భాగంగా శనివారం వాసవి క్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని సింగన్న గూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు, అనంతరం మున్సిపల్ కార్మికులకు, పేపర్ బాయ్ లకు, పోస్ట్ మేన్ లకు సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో, క్లబ్ ఉపాధ్యక్షులు కుకుటపు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బచ్చు రమేష్, కోశాధికారి జంగాల హనుమంతరావు, వైస్ గవర్నర్ వీరెల్లి సతీష్, తాళ్లపల్లి రాము, జిల్లా సర్వీస్ సెక్రటరీ బండారు జ్యోతి, రీజియన్ చైర్మన్ తాటిపల్లి రవీందర్, జోన్ చైర్మన్ ఆకుల రమేష్, క్లబ్ మాజీ జోన్ చైర్మన్, చీకటిమల్ల రాములు,

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

బీబీనగర్, జూలై 12 ప్రభాతవార్త:

మండలంలోని వెంకిర్యాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం పట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్, మాజీ కౌన్సిలర్ పొడిచెర్ల కృష్ణ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఆరే నరసింహ్మ ముదిరాజ్, నాయకులు జంగా మహేష్ యాదవ్, చింతల భూపాల్ రెడ్డి, ఎలిజాల బాలరాజ్ గౌడ్, పోసేటి మల్లయ్య, నీలకంఠ ఆంజనేయులు, మార్త



ఉపేందర్, మార్తా రమేష్, సోము వెంకటేష్, లక్ష్మీనారాయణ చారి, పాల భాస్కర్ గాయపాక, బొల్లోజు రాజు, చిన్న రాముల మల్లేష్, బీరం ప్రేమ్ కుమార్, ఎండి రఫిక్, మెట్టు బాలరాజు, సిలివేరు రాజు తదితరులు పాల్గొన్నారు.


## నేరాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి



బొమ్మలరామారం జూలై 12 ప్రభాతవార్త :

నేరాలు ఘోరాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని రాచకొండ కమిషనరేట్ సి పి జి సుధీర్ బాబు అన్నారు శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు అనంతరం మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసే వారి పట్ల పోలీసులు స్నేహపూర్వకమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ఫిర్యాదు దారు ఫిర్యాదును సత్వరమే పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పాత రికార్డులను కొత్త రికార్డులను పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వ్యవహార శైలి మరియు డ్యూటీ విధానం పై ఆరా తీసి తెలుసుకున్నారు... సిపి వెంట భువనగిరి డిసిపి ఆకాంక్ష యాదవ్ ఐపీఎస్ భువనగిరి ఏసిపి కె రాహుల్ రెడ్డి ఐపిఎస్ సీఐ మరియు సిబ్బంది పాల్గొన్నారు. నేరాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి... ఫిర్యాదుదారును పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలి... బొమ్మలరామారం పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన రాచకొండ సీపీ: సుధీర్ బాబు బొమ్మలరామారం జూలై 12 ప్రభాతవార్త : నేరాలు ఘోరాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని రాచకొండ కమిషనరేట్ సి పి జి సుధీర్ బాబు అన్నారు శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు అనంతరం మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసే వారి పట్ల పోలీసులు స్నేహపూర్వకమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ఫిర్యాదు దారు ఫిర్యాదును సత్వరమే పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పాత రికార్డులను కొత్త రికార్డులను పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వ్యవహార శైలి మరియు డ్యూటీ విధానం పై ఆరా తీసి తెలుసుకున్నారు... సిపి వెంట భువనగిరి డిసిపి ఆకాంక్ష యాదవ్ ఐపీఎస్ భువనగిరి ఏసిపి కె రాహుల్ రెడ్డి ఐపిఎస్ సీఐ మరియు సిబ్బంది పాల్గొన్నారు....

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో సామాజిక న్యాయ దిశగా అడుగులు



భువనగిరి, జూలై 12 ప్రభాతవార్త :

జూలై 9:తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుతో సామాజిక న్యాయాన్ని అమలు చేసే దిశగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచేలా బీసీల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని తీసుకున్న నిర్ణయాలను ప్రశంసించారు. ఎన్నో దశాబ్దాలుగా బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించి వారి అభివృద్ధికి పట్టించుకోని గత ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పేలా, సీఎం రేవంత్ రెడ్డి తన చిత్తశుద్ధిని చాటారని ఐలయ్య తెలిపారు. రాష్ట్రంలో బీసీ గణన చేపట్టడం, ఆ గణాంకాల ఆధారంగా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్న ఆర్డినెన్స్ తేవడం అభినందనీయమని కొనియాడారు. ఓటు బ్యాంక్ రాజకీయాలకు గుడ్‌బై చెప్పుతూ జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీలకు మొక్కుబడి రిజర్వేషన్లు కేటాయిస్తూ వారి ఓట్లను మాత్రమే కోరుకున్న నేతలకు ఇది గుణపాఠంగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. బీసీ సామాజిక వర్గాలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నం దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. బీసీల సంక్షేమానికి తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు పార్టీల తారతమ్యం లేకుండా అన్ని బీసీ సంఘాల నేతలు, సమాజం మొత్తం మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. "ఇది కేవలం ఒక రాజకీయ నిర్ణయం కాదు... ఇది బీసీల హక్కుల సాధనకు తొడిగిన బలమైన పాదయాత్ర," అన్నారురాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ ఆర్డినెన్స్ అనేక సాంకేతిక, రాజ్యాంగ పరమైన అంచనాలను దాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే నిర్ణయం తీసుకోవడం హర్ష నీయమని బీర్ల ఐలయ్య కొనియాడారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ

ఆత్మకూరు(ఎం), జూలై 12 ప్రభాతవార్త:

మండలంలోని మొరిపిరాల(ఎలుకబావి) గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సామ లక్ష్మా రెడ్డి సతీమణి సామ లక్ష్మమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.






## ఈనెల 20న జరిగే రాష్ట్రస్థాయి సదస్సు విజయవంతం చేయాలి

బీబీనగర్, జూలై 12 ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని బ్రహ్మకుమార్స్ సైలెన్స్ రీ ట్రీట్ సెంటర్లో హైదరాబాద్ బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఈనెల 20న పబ్లిక్ రిలేషన్స్ పై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు ను సద్వినియోగం చేసుకోవాలని బ్రహ్మకుమారీస్ సైలెన్స్ రీ ట్రీట్ సెంటర్ డైరెక్టర్లు బి.కె రాజకుమారి, బి. కె సునీత, మీడియా వింగ్ వైస్ చైర్ పర్సన్ బీ.కె సరళ లు కోరారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజిత్ పాఠక్ తో పాటు జాతీయ ప్రజా సంబంధ నిపుణులు హాజరవుతారని తెలిపారు. సమాజంలో విభిన్న రంగాలు, వివిధ వర్గాల మధ్య స్నేహపూర్వక వాతావరణం సృష్టించి శాంతిని నెలకొల్పటంలో పిఆర్ నిపుణులు కీలకపాత్ర పోషించగలరని, వారి వృత్తి నైపుణ్యం పెంచేందుకు ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పి ఆర్ తోపాటు మీడియా, కార్పొరేట్ కమ్యూనికేషన్స్ రంగాల ఉద్యోగులు, విద్యార్థులు అధ్యాపకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిఎం పిఎస్ జిల్లా మహాసభజయప్రదం చేయాలి

భువనగిరి ,జూలై 13 ప్రభాతవార్త :



రాయిగిరి లింగ బసవ గార్డెన్ జూలై 22,23 తేదీలలో జరిగే గొర్రెలు,మేకల పెంపకందారుల సంఘం జి.ఎం.పి.ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి జిల్లా జిఎంపిఎస్ కమిటీ సమావేశం దయ్యాల నర్సింహ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలకు గొల్ల,కురుమలు గొంగళ్ళు,డోలు,తాళం,గజ్జలు ధరించి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. గొల్ల,కురుమలు,గొర్రెల మేకల పెంపకందారులు తమ సమస్యల పరిష్కారానికై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. గొర్రెల మేకలకు మేత,నీరు,వైద్యం,గొర్రెలకు భీమా,గొర్ల కాపరులకు 50సం. లకు పింఛన్లు,సబ్సిడీ రుణాలు,ఎక్స్‌గ్రేషియో,చదువుకున్న యువతీ,యువకులు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొల్ల కుర్మల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక సంఘం గొర్రెలు మేకల పెంపకందారుల సంఘ జిఎంపిఎస్ నని కొనియాడారు..రెండో విడత గొర్ల పంపిణీ నగదు బదిలీ ద్వారా అమలు చేస్తామని కామారెడ్డి బిసి డిక్లరేషన్ కాంగ్రెస్ మేనిఫెస్టో 15,16 పేజీలలో రెండు లక్షల నగదు బదిలీ అధికారంలోకి వచ్చిన మూడు నెలలలో చేస్తామని హామీ ఇచ్చిన హామీని అధికారం చేపట్టి 18 నెలలు అయినా అమలు చేయలేదని విమర్శించారు. రోగాలతో గొర్లు మేకలు చనిపోతున్నాయని ప్రభుత్వం నుండి ఎలాంటి మందులు అందడం లేదని అన్నారు. సంవత్సరానికి మూడుసార్లు నట్టల మందు వేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు నట్టల మందులు వేయలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం మందులు ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలై 22,23 తేదీలలో రాయగిరిలో జరుగు జిల్లా మహాసభలకు,సొసైటీ అధ్యక్ష,కార్యదర్శులు,గొల్ల కురుమలు భారీ సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డైరెక్టర్,జి ఎం పి ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ్మ,,జిల్లా అధ్యక్షులు దయ్యాలనర్సింహ్మ,ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం,సహాయ కార్యదర్శులు కొండె శ్రీశైలం,బుగ్గ చంద్రమౌళి,చేగూరి నర్సింహ్మ,గంగదేవి జంగయ్య,కనరబోయిన చంద్రయ్య,దేవునూరి బాలయ్య,పాక జహంగీర్,నారి మల్లేశం,కడెం బీరప్ప,క్యాసాని నవీన్,బీమగోని బాలరాజు తదితరులుపాల్గొన్నారు

# గట్టుప్పల్ మండలంలో ఆర్ఎంపిల హవా...

## -అర్హతలేనివైద్యం....నిండుప్రాణాలతో చెలగాటం-మండలంలోని అన్ని ప్రైవేట్ వైద్య కేంద్రాలపై తనిఖీలు చేయాలి

**-అర్హతలేని డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి**

*గట్టుప్పల్,12జూలై,(ప్రభాతవార్త):*

నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్రంలో ప్రజల ఆరోగ్యాన్ని ఖాతరుకు గురిచేస్తున్న ప్రమాదకర పరిస్థితులు కొనసాగుతున్నాయి. అర్హతలేని ఆర్ఎంపి(రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్) డాక్టర్లు మెడికల్ విద్యలేకుండానే గుణపాఠాలు చెబుతున్నారు. అవగాహన లేకుండా మందులు, ఇంజక్షన్లు ఇవ్వడం, శస్త్రచికిత్సలు చేయడంలాంటి క్లిష్టమైన చికిత్సలు చేయడం గమనార్హం. తక్కువఖర్చు చికిత్స పేరిట గ్రామీణులు వీరివద్దకు తరలివస్తున్నారు. కానీ అర్హతలతేని వైద్యం వల్లం అధిక డోసులు, ఇన్‌జక్షన్లు, మందులు ఇవ్వడంతో ఇన్‌ఫెక్షన్లు, తదితర సమస్యలు నెలకొంటు న్నాయి. పలుసందర్భాల్లో ప్రాణాపాయా నికి దారితీస్తున్నాయని మండలంలో విశ్వసనీయ సమాచారం. ఇటీవల కాటమయ్య బోనాల సందర్భంగా అత్తగారింటికి వచ్చిన లఘుని శేఖర్ అనే వ్యక్తికి హార్ట్‌ఎటాక్ రావడంతో అతడిని సమీపంలోని ఆర్ఎంపి డాక్టర్ పురుషోత్తం వద్దకు తీసుకెళ్లారు. కానీ పరిస్థితి తీవ్రంగా ఉన్నప్పటికీ అతను అర్థకుమించి వైద్యం చేసి, రాసి ఇచ్చిన మందులు వేసుకోవడంతో నొప్పి పెరిగింది. దీంతో మళ్లీ అదే అర్ఎంపి వద్దకు శేఖర్‌ను తీసుకెళ్లారు. అప్పటికే ఆ వ్యక్తి మరణించగా, ఇంకాబ్రతికే ఉన్నాడంటూ బంధువులకు చెప్పి పెద్ద హాస్పిటల్‌కు తీసుకెళ్లమని తెలపడంతో, వారు మరోచోట ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు శేఖర్ అప్పటికే మృతి చెందినట్లు ధృవీక రించారు. ఇది ఒక్క ఉదాహరణ మాత్రమే. ఇలాంటి ఘటనలు మండలంలో అనేకం.

**ప్రజల్లో ఆందోళన,చర్యలకోసం ఉద్యమం:**

ఈ నేపథ్యంలో యువజన సంఘాలు, సామాజిక కార్యకర్తలు ప్రజల్లో అవగాహన కల్పించేందకు ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని అంటున్నారు. ప్రాణాలపై



కోటిచేతిలో ఉల్లి పెట్టినట్లే ఇది అని ప్రజల్లో తీవ్ర స్పందన వ్యక్తమవుతోంది. ఇది ఒక్క కథ కాదు. ప్రతి గ్రామంలో నిత్య చరిత్ర. ప్రాణాలను కాపాడాల్సి న వైద్యం ప్రాణాలు తీసేదికగా మారకూడదు, ఈ సమస్యపై తక్షణ చర్య తీసుకోవడం అనివార్యం. గట్టుప్పల్ మండలంలో ఆర్ఎంపిల ఆజమాయిషీపై అధికారుల మౌనం పట్ల ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతు న్నాయి. అధికారులు మౌనం వీడకపోవడానికి కారణాలే ఏమైనా ఉన్నాయా, ఎందుకు మౌనంవహిస్తున్నారు. ఏమైనా లాభాపేక్ష సంబంధాలు ఉన్నాయా అని ప్రజలు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అనర్హమైన ఆర్ఎంపిలు నిర్భయంగా పద్ధతిలేని వైద్యం చేస్తుండటంపై ప్రజల్లో ఆగ్రహం పెరిగిపోతుంది. వీరివల్ల ఇప్పటికే కొన్ని విషాద సంఘటనలు నమోదు అవుతున్నా ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం స్పందించక పోవడం స్థానికులను తీవ్రంగా కలవరపె డుతోంది. పిట్టకింత బెల్లం–నాకింతబెల్లం అనే వ్యంగ్య పదం స్థానిక పరిస్థితిని బహిరంగం చేస్తోంది. ఇది కొందరు అధికారులు ఆర్ఎంపిల వద్దనుంచి లాభాలు పొందుతూ వారిపై చర్యలు తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగా మూగబోయారని స్థానికులు భావిస్తున్నారు. వాస్తవానికి అర్హతలేని వ్యక్తులు వైద్య సేవల పేరుతో మానవ జీవితాలతో ఆటలాడటంపై బాధ్యత ఆరోగ్యశాఖ తీసుకోవాలి. అయినా వారు స్పందించకపోవడం బాధ్యతారాహిత్యమ్మేమేకాదు, ప్రజల జీవితాలకు ప్రమాదకరమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు తమ విధులను సక్రమంగా నర్వర్తించకపోతే ప్రజలు



ప్రజాస్వామ్య మార్గాల్లో పోరాటాలు చేయాల్సి వస్తుందని సామాజిక కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.

**ఆర్ఎంపి పురుషోత్తం నిర్లక్ష్య వైద్యంపై కలెక్టర్ ,డిఎంహెచ్ఓకు వినతి**

ఇటీవల గట్టుప్పల్ మండలానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ పురుషోత్తం నిర్లక్ష్య వైద్యం కారణంగా మృతిచెందిన లగ్గోని శేఖర్ కుటుంబ సభ్యులు, మృతుడి భార్య లగ్గోని సంజుత పురుషోత్తంవపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓకు వినతి పత్రం అందజేశారు. తమకు జరిగిన అన్యాయం ఇంకెవరికీ జరుగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. పురుషోత్తం అవగాహన లేని వైద్యం వల్ల తన భర్త మరణించాడని, తాను, పిల్లలు పెద్ద దిక్కును కోల్పోయి అనాథలమయ్యామని కన్నీటిపర్యంతం అయ్యారు. న్యాయం కోరుతు కన్నీటి విన్నపం చేశారు. తన భర్త చనిపోయి ఇన్ని రోజులు అవుతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అనుమానం వ్యక్తం చేశారు. డబ్బులకు లాలూచిపడి వాస్తవాలను దాచే ప్రయత్నం చేస్తున్నట్లుగా అనిపిస్తుందని, మాకు న్యాయం కావాలని కోరారు. సంబంధిత అధికారులు తక్షణం చర్యలు తీసుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు., మండలంలో అన్ని ప్రైవేట్ వైద్య కేంద్రాలపై తనిఖీలు చేయాలని, అర్హత లేని డాక్టర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని, గ్రామీణుల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

*మర్రిగూడ,12జూలై,(ప్రభాతవార్త):*

కంటిచూపు బాగుండాలనే చల్లని చూపుతో తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్‌పేరుతో ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర్ కంటి ఆసుపత్రివారి సౌజన్యంతోఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఉచిత కంటివైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు నాలుగు విడతలుగా కంటివైద్య శిబిరాలు నిర్వహించి 682 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశారు. మునుగోడులో నిర్వహించిన మొదటివిడత ఉచితకంటి వైద్యశిబిరంలో 216 మందికి, 2వ విడతలో 108మందికి, 3వ విడతలో చండూరు ప్రజలకు 129మందికి, నాంపల్లిలో నిర్వహించిన 4వ విడత వైద్యశిబిరంలో 229మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి తల్లి, తండ్రికి పెద్ద కొడుకుగా మారి కంటిశస్త్ర



చికిత్సలు చేయిస్తున్నారు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి. ఆదివారం మర్రిగూడ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 5వ విడత ఉచిత కంటి వైద్యశిబిరానికి ఏర్పాట్లను స్థానిక నాయ కులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు ఈ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామాల్లో టామ్‌టామ్ వేయించి, ప్రచారం నిర్వహించారు నాయకులు. శిబిరానికి విచ్చేసే మర్రిగూడ మండల ప్రజలకు, రోగులకు, వారివెంట వచ్చేవారికి 2500మందికి భోజనానికి ముమ్మర



ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు కొడాల అల్వాల్‌రెడ్డి, మండలపార్టీల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, అధికారుల ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పిఏలు మధుగౌడ్, ప్రసాద్, ప్రదీప్ ఆధ్వర్యంలో సిఐ డి.రాజు, మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి పర్యవేక్షణలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు బహుళ సంఖ్యలో పాల్గొని ముమ్మర ఏర్పాట్లు చేశారు.

## బిసిల విషయంలో కాంగ్రెస్,బిజెపి తోడు దొంగలే...

*కొండమల్లేపల్లి,12జూలై,(ప్రభాతవార్త):*

బిసిలను మోసం చేయడంలో కాంగ్రెస్, బిజెపిలు రెండూ తోడు దొంగలని టిఆర్ఎస్ మండల యువజన ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రజనీకాంత్ విమర్శించారు. నాటి పంచాయతీరాజ్ చట్టం ద్వారా కొన్ని వర్గాలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ లేనివారికి 50శాతం ఉన్న రిజర్వేషన్ పెంచకుండా ఒక వర్గాన్ని సంతృప్తి పరచడంకోసంవారికి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించి నాడు బిసిలకు ఉన్న రిజర్వేషన్లు తగ్గించారని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సాధారణ ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ కల్పిం చడం అనే అంశాన్ని విస్మరించిందన్నారు. నానాటికీ రిజర్వేషన్ తగ్గుతూ వచ్చిందని, బిజెపి ప్రభుత్వం ఆనాడు అధికారంలోకి వచ్చాక బిసిల రిజర్వేషన్ల కోసం ఎటువంటిచర్యలు తీసుకోకుండా పాతపద్ధతిని అనుసరించిందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి, కాంగ్రెస్ పెద్దలు బిసిల రిజర్వేషన్ పెంచడంకోసం ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఈనాడు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని కపట ప్రేమ ఒలకబోస్తున్నార న్నారు. కాంగ్రెస్‌కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, కోర్టులు, కేసులు, చట్టాలు అని కుంటి సాకులతో బిసిలకు అన్యాయం చేయాలని చూస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. బిజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు సాధించాలని డిమాండ్ చేశారు.




## కరాటే ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగపడుతుంది

*చండూరు,12జూలై,(ప్రభాతవార్త):*

చండూరు మున్సిపాలిటీలోగల భవానీ ఫంక్షన్‌హాల్‌లో శనివారం జపాన్ కరాటే అసోసియేషన్ షోకొటెన్ ఇండియా నిర్వహించిన ఉచిత కరాటే శిక్షణ, బెల్టుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎంపిపి, మాజీ మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న పాల్గొని శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కరాటే ఆత్మరక్షణకు దోహదంచేస్తుందని అన్నారు. అనంతరం కరాటే మాస్టర్ కారింగు రవిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ ఉపాధ్యక్షుడు కురపాటి సుదర్శన్, ఐతరాజు మల్లేష్, గీతా విద్యాసంస్థల కరస్పాండెంట్ పోలోజు నరసింహాచారి, గంట విజయ్, బోడ శ్రీకాంత్, ఖాతరాజు వెంకన్న, కరాటే విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కుంభం శ్రీనివాస్‌రెడ్డికి అభినందనలు

*చండూరు రూరల్,12జూలై,(ప్రభాతవార్త):*



ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రధాన అనుచరుడు కుంభం శ్రీనివాస్‌రెడ్డి నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్‌గా ఎన్నికైన సందర్భంగా చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుక

*చింతపల్లి,12జూలై,(ప్రభాతవార్త):*



మండల కేంద్రానికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ నాయకులు నల్ల ప్రసాద్ జన్మదినం సందర్భంగా శనివారం తన స్నేహితులు ఆదర్శ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, గుడ్లు పంపిణీ చేసి వారిమధ్యలో ప్రసాద్ జన్మదిన వేడుకలు నిర్వహించి ,కేక్ కట్ చేశారు. ప్రతిఒక్కరూ పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు పోకుండా వృద్ధులకు, వికలాంగులకు సహకారం అందించాలని అన్నారు. ఒక్కరోజైనా వారికి సంపూర్ణ ఆహారాన్ని అందించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాగే ఆశ్రమంలో ఆశ్రమాలలో పుట్టినరోజు వేడుకలను నిర్వహించుకోవాలన్నారు. ఈ సందర్భంగా వృద్ధులు ప్రసాద్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి మహేష్, నల్ల సాయికిరణ్, సైదులు, గౌతమ్, అజయ్, సన్ని, నాని, శివ, పాల్గొన్నారు.

## అజయ్ మృతి బాధాకరం: కంకణాల

*చింతపల్లి,12జూలై,(ప్రభాతవార్త):*



చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో సమ్మక్కనగర్ కాలనీకి చెందిన కూన అజయ్ మృతి బాధాకరమని బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం విద్యుత్‌ఘాతంలో మృతిచెందిన అజయ్ మృతదేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. విద్యుత్‌ఘాతంలో మృతిచెందిన అజయ్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కంకణాల వెంకట్‌రెడ్డి కోరారు. అజయ్ ఆత్మకు శాంతిచేకూరాలని కోరుకున్నారు. అనంతరం ఆదే గ్రామానికి చెందిన అనంతుల భిక్షమయ్య దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# వీధి వ్యాపారులను దెబ్బతీస్తున్న కార్పొరేట్ అంగళ్లు

### పూజర్ల శంబయ్య మాజీ బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్....!!




**ప్రభాతవార్త నకిరేకల్ జులై 12** ప్రపంచీకరణ ముప్పు చిన్న పట్టణాలకూ వ్యాపించి పెద్ద పెద్ద అంగళ్లు, షాపింగ్ మాల్స్ వీధి వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నాయని, చిరు వ్యారులను ఆదుకునేందుకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని రాష్ట్ర బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య అన్నారు,ఈ రోజు రహదారి బంగ్లా వద్ద ప్రారంభమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ కామర్స్ విభాగం తృతీయ సంవత్సరం విద్యార్థులు వీధి వ్యాపారుల జీవనోపాధి పై నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పూజర్ల శంభయ్య మాట్లాడారు. బి.కాం విద్యార్థులు తొలిసారిగా నకిరేకల్ వీధి వ్యాపారులపై తలపెట్టిన రెండు రోజుల సర్వే విజయవంతం కావాలని, లాభాపేక్ష ఏమాత్రం లేకుండా చిన్నమొత్తంతో రోడ్లపక్కన సరుకులను విక్రయిస్తూ కుటుంబాల్ని పోషించుకుంటున్న చిరు వ్యాపారుల సాధక బాధకాలను సర్వేలో విద్యార్థులు సమగ్రంగా అధ్యయనం చేయాలని పూజర్ల శంభయ్య విద్యార్థులకు సూచించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య మాట్లాడుతూ వీధి వ్యాపారుల జీవనోపాధి పై జరుగుతున్న రెండు రోజుల సర్వే విద్యార్థులు భవిష్యత్తులో మంచి పరిశోధకులుగా మారేందుకు దోహదపడగలదని, క్షేత్రస్థాయిలో వీధి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ తెలుసుకోవడమే కాకుండా పరిష్కార మార్గాలను సూచిస్తూ విద్యార్థులు సర్వే నివేదికను రూపొందించాలని అన్నారు. కార్యక్రమానికి కామర్స్ సీనియర్ అధ్యాపకులు సిహెచ్.చ్ శ్రీను అనుసంధాన కర్తగా వ్యవహరించగా సహాధ్యాపకులు ఉపేందర్, శివశంకర్,నర్సింహాచారి, బి.కాం విద్యార్థులు పాల్గొన్నారు,




## తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఆర్డీవో రమణారెడ్డి

*డిండి, జూలై 12, ప్రభాతవార్త,*



డిండి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని శనివారం దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా భూభారతి ఫైళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సలహాలు, సూచనలు అందజేశారు.మండల తహశీల్దార్ అంబటి ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, ఆర్ఐ వెంకట్, జూనియర్ అసిస్టెంట్లు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు ఔదార్యం

### సొంత డబ్బులతో కాలువ పూడికతీత





**కట్టంగూర్, జూలై 12, ప్రభాతవార్త,** మండలంలోని ఐటీపాముల గ్రామంలోని యస్.యల్.బి.సి. కాలువకి సబ్ కాలువ అయినా రసూల్ గూడెం, రామచంరాపురం కు వెళ్లే కాలువ హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి దగ్గర పూర్తిగా కూలిపోయింది. దీంతో ఇట్టి విషయాన్ని కట్టంగూరు పిఎస్సీఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన నూక సైదులు అక్కడికి వెళ్లి వెంటనే సొంత ఖర్చులతో జెసిబిని పిలిపించి పూడిక తీయించారు. పూడిక తీయడంతో కాలువ నీళ్లు వస్తున్నాయి. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్య క్రమంలో రైతులు చెవుగోని తిరుమలేష్, గోపగోని యాదయ్య, అనంతుల సతీష్, ముక్కెర విజయ్, బొడ్డుపెల్లి శివయ్య, ఇతర రైతులు పాల్గొన్నారు.

## జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

*ప్రభాతవార్త కేతేపల్లి జూలై 12*



కేతేపల్లి మండలం కొర్లపహాడ్ గ్రామం రామాలయం గుడిలో మన కేతేపల్లి ఎస్సై ఉప్పల సతీష్ ఆధ్వర్యంలో జాగృతి కళాజాత జాతర బృందం వారి చేత రోడ్డు ప్రమాదాలు, గంజాయి, ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, మాజీ ఎంపిటిసి రమేష్ ,జాగృతి కళా జాతర ఇన్చార్జి హుస్సేన్, ఎస్.కె పురుషోత్తం,ఎల్ చంద్రశేఖర్, రాజు, కేతేపల్లి ఏఎస్ఐ దేవ సహాయం, పోలీస్ సిబ్బంది తదితరులు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్రషర్ మిల్లును తొలగించండి సార్లు

### చీకటి గూడెం రామచంద్ర నగర్ కాలనీవాసులు





**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 12** కేతేపల్లి మండలం చీకటి గూడెం గ్రామానికి చెందిన రామచంద్రపురం కాలనీ వాసుల ఆవేదన,క్రషర్ మిల్లు నుండి వెలుబడుతున్న దుమ్ము, ధూళి,శబ్దంతో భయ పడుతున్న రామచంద్ర నగర్ కాలనీవాసులు, క్రషర్ మిల్లును తొలగించండి, రామచంద్ర నగర్ రైతులు బాధితులు చింతం భద్రయ్య, చింత ఉపేంద్ర చింతం రాజు, చంద్రకళ, మమత, గ్రామ ప్రజలమైన మాకు ఎన్హెచ్65 రహదారి పక్కన చింతం రామ సుశీల వ్యవసాయ భూముల్లో సదరు రెండు ఎకరాల విస్తీర్ణంలో కొద్ది నెలల క్రితం ఒక కంకర మిల్లును నెలకొల్పి అందులో కంకర సిమెంట్ మిక్సింగ్ చేస్తూ రవాణా కొనసాగిస్తున్నారు, నిత్యం పొలాల్లో దుమ్ము పడి పంటను నాశనం చేస్తున్నారు మా యొక్క నివాసములపై దుమ్ము ధూళి శబ్దంతో కాలుష్యంతో నాకు మా కాలనీ పిల్లలకు ఆరోగ్యం పై చెలగాటం ఆడుతున్నారు, క్రషర్ మిల్లు నుండి, వచ్చే దుమ్ము కలలో పడి నల్లటి కంటి సమస్యలు ఎదురవుతున్నాయి,రాత్రిపూట భయంకరమైన శబ్దాలకు పిల్లలు పెద్దలు వృద్ధులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు,అందులో దుమ్ముతో ఆరుబయట బట్టలు ఆరవేయడానికి ఇబ్బందులకు గురి అవుతున్నాము, నిత్యం శబ్దంతో మాకు పంట పొలాలకు నష్టం కలిగిస్తున్న క్రషర్ మిల్లు యాజమాన్యంపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాకు పంట పొలాలకు మా ఆరోగ్యాలకు నష్టపరిహారం చెల్లించే విధంగా సహకరించాలని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## దిశాదినకర్మలో పాల్గొన్న గాజుల సుకన్య

*ప్రభాతవార్త నకిరేకల్ జూలై12*



నకిరేకల్ మండల్ మంగళపల్లి గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ తండు వీరయ్య దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన,గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్, సిపిఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య కార్యకర్తకు అండగా నిలిచిన స్వయం సేవకులు,బిజెపి శ్రేణులు

**నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 12** సామాన్య కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచి తమ ఐక్యతను చాటుకున్నారు రాష్ట్రీయ స్వయం సేవకులు,బిజెపి శ్రేణులు.మండలంలోని చిన్న నారాయణపురం గ్రామానికి చెందిన విహెచ్పి ప్రఖండ అధ్యక్షు శిగ స్వామి ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందారు.దంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది.అత్యంత పేదరికంలో ఉన్న ఆ కుటుంబ సభ్యులకు జీవితం గడవడం కూడా కష్టతరంగా ఉండడాన్ని గమనించిన రాష్ట్రీయ స్వయం సేవకులు బిజెపి శ్రేణులు ప్రస్తుతహాయంగా వారి కుటుంబానికి 75వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు స్వయం సేవకులు,బిజెపి క్షేత్రం నాయకులు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కర్రావు, నల్లగొండ నాగరాజు,బిల్లకంటి శ్రీకాంత్,కుకుట్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి బహుమతిని గెలిచిన మండల యువ క్రికెటర్లు



**నార్కట్పల్లి ప్రబాతవార్త జులై 12** సియాన్ యూత్ నల్గొండ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో మొదటి బహుమతిని మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన క్రికెట్ టీం గెలుచుకున్నారు. కెప్టెన్. మేడికిరణ్ కుమార్, మేడిహరికృష్ణ, సిరిపంగి మహేందర్, దండు జగన్,ఇంద్రకంటి లింగస్వామి, రాంబాబు, స్వామి, శ్రీను, శివకుమార్, మహేష్, చింటూ, ప్రభాస్, అఖిల్, పాల్గొనడం జరిగింది.మొత్తం టోర్నమెంట్లో 12 టీం లోకి గాను వరుసగా నాలుగు గెలిచి కప్పు గెలుపొందడం జరిగింది.

# ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం అదనపు హాల్ ప్రారంభించిన మంత్రులు

*జూలై 12 ప్రభాతవార్త తిప్పర్తి*

తిప్పర్తి మండల కేంద్రంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో అదనపు హాలు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ సినిమా ఫోటోగ్రఫీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కలిసి శనివారం ప్రారంభించారు మంత్రి మాట్లాడుతూ ప్రాథమిక వైద్య సదుపాయాలు విస్తరణ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన ఆరోగ్యం సేవలు అందించాలని ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వేముల వీరేశం. బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్. కలెక్టర్ ఇలా త్రిపాఠి సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ పాల్గొన్నారు అంతకుముందు మంత్రులు రాకతో అద్దంకి నార్కట్‌పల్లి బైపాస్ నుండి స్వాగతం పలుకుతూ తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్ ఆధ్వర్యంలోభారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్. పాశం రామ్ రెడ్డి. డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి. చింతకుంట్ల రవీందర్ రెడ్డి. ముత్తినేని శ్యాంసుందర్. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి. పాదూరి శ్రీనివాస్ రెడ్డి. ఉట్కూరి సందీప్ రెడ్డి. వెంకట్రాంరెడ్డి. పల్లె



ఎల్లయ్య. రొట్టెల రమేష్. జాకెటి మోష. అంబేద్కర్. ఎల్లంల సతీష్ రెడ్డి. నాగేశ్వరరావు. కోన వెంకన్న. బత్తిని మట్టయ్య. పుల్లభట్ల ప్రవీణ్ కుమార్. నలప రాజు శ్రీనివాస్ .మర్రి యాదయ్య. కొండల్. పిచ్చిరెడ్డి. వివిధ గ్రామాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# నేత్రదానం పై అవగాహన పెంచుకోవాలి

నేత్రదాన అవగాహన కెనోపిని ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు

గుంటకండ్ల దామోదర్ రెడి



**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 12** ప్రతి ఒక్కరూ నేత్రదానం పై అవగాహన పెంచుకోవాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటకండ్ల దామోదర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం బోయవాడ లోని పెన్షనర్స్ సామాజిక సేవ సదన్ లో రాష్ట్ర అధ్యక్షులు గుంటకండ్ల దామోదర్ రెడ్డి నేత్రదాన అవగాహన కెనోపిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో కార్నియా అంధత్వం తో బాధపడుతున్న వారు 13 లక్షల మంది ఉన్నారని వీరందరికీ కంటి చూపు రావాలంటే మరణానంతర నేత్రదానం ఒక్కటే పరిష్కారమని, నేత్రదానానికి దాత యొక్క వయస్సు, కంటి ఆపరేషన్లు, కంటిచూపుతో సంబంధం లేదని, అందుకే మన చుట్టుపక్కల ఎవరైనా స్వర్గస్తులయితే వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయించవలెనని, ఒకవేళ పార్థివదేహాన్ని ఫ్రీజర్ బాక్స్ లో ఉంచినట్లయితే 12 నుంచి 15 గంటలలోగా నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు నుండి నలుగురు కార్నియల్ అంధులకు కంటిచూపును ప్రసాదించవచ్చని అందుకు వారి కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల 9948143299 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని తెలిపారు. కెనోపి ప్రదర్శన ద్వారా, తెలుగు పాంప్లెట్ అందించుట ద్వారా నేత్రదానం గూర్చి వేలాది మందికి అవగాహన కల్పిస్తూ 144 మంది స్వర్గస్తులైన వారి నుండి 288 కార్నియా అను కంటిపొర లను సేకరించి 300 కి పైగా కార్నియల్ అంధులకు కంటిచూపును అందించిన లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నల్గొండ, ఐ డొనేషన్ సెంటర్ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కె.వి ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరినాథ్ కడిమి, మేనేజర్ డాక్టర్ పుల్లారావు, సభ్యులు డాక్టర్ ప్రనూష, డాక్టర్ నితీష, కోట సరిత, చంద్రశేఖర్ చిరునోముల, బచ్చలకూర జానీ, వేముల సాయికుమార్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ దామర యాదయ్య, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ కొనకంచి విజయకుమార్,జిల్లా అధ్యక్షులు జి వెంకట్ రెడ్డి, కార్యదర్శి శ్రీశైలం, వాసుదేవ్, జిల్లా ప్రచార కార్యదర్శి మందడి శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం

*నల్లగొండ, ప్రభాతవార్త జూలై 12 :*



రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం చొప్పున రిజర్వేషన్లు కేటాయించాలని తాజా క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించిన సందర్భంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఫ్లెక్సీకి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి దేంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు పోతుందని అన్నారు రానున్న రోజుల్లో ప్రజా సంక్షేమం అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు చేరవేసేందుకు అధికారులు, పార్టీ నాయకులు చేయాలని కోరారు. అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి క్లాక్ టవర్ సెంటర్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 14న నీలగిరికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుని రాక

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 12:** బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షుడుగా నియమితులైన ఎన్ రామచంద్ర రావు ఈనెల 14 జులై జిల్లా కేంద్రానికి రానున్నట్లు భారతీయ జనతా పార్టీ టూటౌన్ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం, పట్టణ ప్రధాన కార్యదర్శులు మంగళపల్లి కిషన్, కటకం శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్ద ఎత్తున వారికి స్వాగతం పలకడం కోసం వెంకటేశ్వర కాలనీ దేవస్థానం వద్దకు రాగలరని అక్కడ నుండి ర్యాలీగా పెద్ద గడియారం మీదుగా చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ వరకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క కార్యకర్త, బిజెపి బూత్ అధ్యక్షులు, క్రియాశీల సభ్యులు, సీనియర్ నాయకులు, ప్రతి ఒక్కరు తప్పక ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశ పరీక్షకు చివరి తేది జూలై 15

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 12:** డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంఎంబిఎ, ఎంబిఏ హెల్త్ కేర్ మేనేజ్ మెంట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది జూలై 15 అని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మరియు డా. బి. ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ డా. బొజ్జ అనిల్ కుమార్ తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఎంబిఏ లోగాని, ఎంబిఏ హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్ మెంట్ లో చేరాలంటే ఐసెట్ లోగాని, ఓపెన్ యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ ప్రరీక్షలోగాని తప్పని సరిగా అర్హత సాధించాలని అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ దరఖాస్తు చేయాలంటే డిగ్రీలో 50 శాతం మార్కులు సాధించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ లకు 45 శాతం మర్కులు తప్పనిసరి. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారు అపోలో హాస్పిటల్ , కిమ్స్, దక్కన్ మెడికల్ కాలేజీలోని ఎంబిఏ హాస్పిటల్ హెల్త్ కేర్ మేనేజ్ మెంట్ అడ్మిషన్ పొందవచ్చన్నారు. యూనివర్సిటీలోని జనరల్ ఎంబిఏలో చేరాలన్నా ఈ ప్రవేశ పరీక్ష రాయలన్నారు. వివరాల కోసం యూనివర్సిటీ వెబ్ సైట్ ను సంప్రదించాలన్నారు.ఇతర వివరాల కోసం 9985976156 నెంబర్ కు కార్యాలయ పని వేళల్లో ఫోన్ చేయవచ్చని తెలిపారు.

## నల్లగొండ వార్త

# ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవనానికి శంకుస్థాపన

మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్



**నల్గొండ రూరల్ మండలం, జులై 12, ప్రభాతవార్త:** నల్గొండ మండల పరిధిలోని దండంపల్లి గ్రామంలోరూ.8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవనానికి రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లు హాజరై శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రవాణా శాఖ కమిషనర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చట్లపర్తి రాంరెడ్డి మృతి బాధాకరం

మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**పెద్ద అడిశర్లపల్లి, 12జూలై ప్రభాతవార్త:** గుడిపల్లి గ్రామానికి చెందిన చట్లపర్తి రాంరెడ్డి మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం నాడు హైదరాబాద్ బైరామల్ గూడా లో రాంరెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని రాంరెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, గోలి గిరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలలో సైంటిఫిక్ టెంపర్ ని పెంచాలి

జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి


**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 12 :** సమాజంలో ఉన్న అనేక పీడనలు తొలగిపోవాలి అంటే శాస్త్రీయ సమాజాన్ని రూపొందించడం ఒకటే మార్గమని దీనిలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వైద్యులు, మేధావులు, న్యాయవాదులు, పాత్రికేయులు, యువజనులు, విద్యార్థులు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో పనిచేసే వారందరూ కూడా పాల్గొని తమ వంతుగా ప్రజలలో శాస్త్రీయ దృక్పథం పెంపొందేటట్లు కృషి చేయాలని తేదీ 12.7.2025 శనివారం రోజున నల్లగొండ జిల్లా కమిటీ సమావేశంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి తెలియజేశారు. 2025 26 సంవత్సరానికి గాను జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు, అదేవిధంగా జనవిజ్ఞాన వేదిక రూపొందించే మాసపత్రిక చెకుముకి చందాదారులను చేయించడం వంటి కార్యక్రమాలకు దిశా నిర్దేశం చేశారు. నల్లగొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాఫెల్ మరియు రాష్ట్ర కమిటీ బాధ్యులు వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కనుకుంట్ల విద్యాసాగర్, దగ్గుపాటి విమల, జిల్లా కమిటీ బాధ్యులు మధుసూదన్, గౌతమి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన దొడ్డ ప్రస్థానం -అలుపెరగని ఉద్యమ నేతకు అంతిమ నివాళి

*చిలుకూరు, జులై 12 ప్రభాతవార్త*

చిలుకూరు మండల కేంద్రానికి చెందిన సిపిఐ నేత తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డ నారాయణ రావు (96) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి ఆయన స్వగ్రామంలో కన్నుమూశారు. 1948లో అష్టమాంధ్ర మహాసభ సందర్భంగా సిపిఐ పార్టీలో చేరిన ఆయన ఉమ్మడి నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శిగా







సేవలందించారు చిలుకూరులో గ్రామ సర్పంచ్ గా. ఎంపీపీగా. సింగిల్ విండో చైర్మన్ గా పనిచేశారు. తెలంగాణ పోరాట చరిత్రలో ఆయనకు చిరస్థాయిగా స్థానం ఉంటుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి దన్నుగా నిలిచి నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచే వరకు నిలబడిన మహోన్నత వ్యక్తి దొడ్డ నారాయణ రావు అని పలువురు కొనియాడారు. 1940 దశకంలో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డ నారాయణరావు అన్న దొడ్డ నరసయ్య అమ్రాబాద్ అడవుల్లో దళ కమాండర్ గా పోరాటం సాగించారు ఆయన బాటలోనే నారాయణరావు నడిచారు నారాయణరావు మృతి పట్ల పలువురి నేతల నివాళినారాయణ రావు మృతదేహానికి పూలమాలలతో నివాళులర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర నాయకులు నారాయణ. మాజీ మంత్రి గుంతకుండ్ల జగదీశ్ రెడ్డి. కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఎం నాయకులు జూలకంటి రంగారెడ్డి. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్. వేనెపల్లి చందర్రావు. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సిపిఐ రాష్ట్ర నాయకులు గన్నా చంద్రశేఖర్. మాజీ జెడ్పిటిసి బట్టు శివాజీ నాయక్. టిడిపి నాయకులు ఒరుగంటి ప్రభాకర్ మాజీ ఎంపీపీ కవితా రెడ్డి. వైద్యులు జాస్తి సుబ్బారావు. సిపిఐ నాయకులు వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

## యాదగిరిగుట్ట పైన ఏర్పాటుచేసే శంఖు చక్ర నామాల నమూనాల ఆమోదం

*యాదగిరిగుట్ట, జులై 12 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట పైన ఏర్పాటు చేసే శంకు చక్ర నామములకు సంబందించి పనులను సత్వరమే చేపట్టి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కార్యనిర్వాహణాదికారి, కమిషనర్ వెంకటరావు ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత అధికారులను ఆదేశిస్తూ శంకు చక్ర నామముల నమూనాలు ఆమోదించిన అనంతరం ఆయన పనుల వేగవంతం పై దృష్టి సారించారు. దేవస్థానం నందు గతంలో ఉన్న శంకు చక్ర నామములను పునరుద్ధరణ చేస్తూ భక్తులు దూరం నుంచి కూడా తిలకించే విధముగా శ్రీ



స్వామి వారిని స్మరించుకొనుటకు అనుకూలంగా గతంలో ఏర్పాటు చేసిన మాదిరిగా కొండపైన ప్రసాద విక్రయం పై భాగంలో ఏర్పాటు చేయుటకు గాను ప్రధాన అర్చకులు, దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, దేవాదాయ శాఖ స్థపతి, భాస్కరాయని నరసింహ మూర్తి అనువంశిక ధర్మకర్త వారితో సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ కొనసాగించారు. ఈవో గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కమిషనర్ వెంకట్రావు భక్తులకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకోవడంలో కనిపిస్తున్న వేగం అమలులో కూడా ఉంది. కొండ కింది నుండి దూర మార్గంలో కూడా శంకు చక్ర నామాలు భక్తులకు కనిపించే విధంగా ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఇంటర్నేషనల్ మనం బుక్ ఆఫ్ రికార్డు అవార్డు అందుకున్న బండారి

*ఆలేరు జులై 12 ప్రభాతవార్త*

ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్ ఒకవైపు పోలీసు ఉద్యోగం చేస్తూనే తను ఉద్యోగం సాధించడానికి పడ్డ కష్టం ఇంకొక నిరుపేద విద్యార్థి పడవద్దు అనే ఉద్దేశంతో స్టేట్, సెంట్రల్ పోలీస్ జాబ్స్ కు చదివే వారికోసం 2023 లో సైనిక గ్రూప్ ను స్థాపించి రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న నిరుపేద విద్యార్థులను ఉత్తేజపరుస్తూ వాట్సాప్ మాధ్యమం ద్వారా 8000 మందికి పైగా ఉచిత ఆన్లైన్ క్లాసెస్, స్టడీ మెటీరియల్స్, ప్రాక్టీస్ పేపర్స్, అందుబాటులో




ఉంచడం బుక్స్, షూస్ కొనుక్కోలేని వారికి దాతల సహకారంతో వాటిని సమకూరుస్తూ ఉండడం వల్ల ఇప్పటివరకు 175 మంది ఇండియన్ ఆర్మీ, స్టేట్ పోలీసులో ఉద్యోగాలను సంపాదించారు. ప్రతి 2 నెలలకు ఒకసారి 30 మందికి ఉచిత శిక్షణ, భోజన, వసతి సౌకర్యం కల్పిస్తూ దేశ సైనికులుగా తీర్చిదిద్దుతున్న వీరి సేవలను గుర్తించిన మనం ఫౌండేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారు సైనిక గ్రూప్ ఫౌండర్ ఐన బండారి ప్రసాద్ ముదిరాజ్ కు ఇంటర్నేషనల్ మనం బుక్ ఆఫ్ రికార్డు, భారత్ యూత్ ఐకాన్ నేషనల్ అవార్డును శ్రీ త్యాగరాయ గానసభలో అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ చక్రవర్తి , హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నేరేళ్ల మాల్యాద్రి , మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, సీ.ఐ పురుషోత్తం , సైనిక గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న గంధ మల్ల రిజర్వాయర్ సర్వే పనులు



*తుర్కపల్లి, జులై 12 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో శనివారం గంధ మల్ల రిజర్వాయర్ సర్వే పనులను నిర్వహించారు ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశనాయక్ ,ఆర్ ఐ జహంగీర్, డీజీ శైలేందర్, ఏ ఈ ఈ బికు ,సాయిరాం, చైతన్య, దివ్య, సర్వే శ్రీనివాస్, ఎస్ఐ తక్యుద్దీన్, తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



*ఆలేరు జులై 12 ప్రభాతవా ర్త*

గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణం ఎం జి ఎన్ ఆర్ఈ జి ఎస్ 20 లక్షల రూపాయల నిధులతో, 25 సంవత్సరాల గల ప్రభుత్వ భూమిలో పున ప్రారంభించి ప్లాట్ లను పంపిణీ చేసి తన సొంత నిధులతో బోరు వేసి, సీసీ రోడ్డు లను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం స్థానిక సంస్థ ఎన్నికల్లో 42!! బి సీ రిజర్వేషన్ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, అట్లూరి లక్ష్మణ్,, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలాలలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలలో అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మాజి ఎంపీపీ గంధమల అశోక్, మాజి ఎంపీటీసీ అరె ప్రశాంత్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మాజీ ఎంపిటిసి బాకీ లక్ష్మి, రామ్ మల్లయ్య, పాల సంఘం చైర్మన్ తండా యాదగిరి, బందారపు మధు, భీమ గాని శ్రీనివాస్, లగ్గాని కుమార్, బాకీ అశోక్, ఇందూరు రామకృష్ణారెడ్డి, పర్ని వేణుగోపాల్ రెడ్డి, తండ ఉప్పలయ్య, వట్టిపల్లి శ్రీనివాస్, తుంగ కుమార్, బుగ్గ నవీన్, సురేష్,దుసరి మురళి, కర్రే అజయ్, జహంగీర్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమపథకాలు ఎప్పుడిస్తరని ప్రశ్నిస్తే బిఆర్ఎస్ కార్యకర్తల పై అక్రమకేసులు

### బిఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు

*హుజూర్‌నగర్ రూరల్,జులై12,ప్రభాతవార్త:*

ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన సంక్షేమ పథకాలు ఎప్పుడిస్తారని ప్రశ్నించిన బిఆర్ఎస్ కార్యకర్తల పై అక్రమ కేసులుపెట్టి పోలీసులు వేధిస్తున్నారని హుజూర్‌నగర్ బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గోపాలపురంలో బిఆర్ఎస్ నాయకుల సమన్వయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ,నీటిపారుదల శాఖ మంత్రి గా ఉన్న ఉత్తమ్ కుమార్‌రెడ్డి కి గోదావరి, కృష్ణా బేసిన్ నదీ జలాల్లో తెలంగాణాకు నీటివాటా ఎంతో తెలవదని ఆరోపించారు. సాగర్ ఆయకట్టు క్రింద ఉన్న రైతులు నార్లు పోసి నందికొండ నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారని, ఎడమకాలవ ద్వారా పోలీసుపహరా లో ఆంధ్రప్రాంతానికి నీళ్ల తరలించుకు పోతుంటే అవేమి పట్టించుకోకుండా తమకేం పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆంధ్రకు నీటి తరలింపు నిలిపివేసి సాగర్ ఆయకట్టులోని ఖరీఫ్ పంటకు వెంటనే నీళ్ళు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన సన్నవడ్లు సమయానికి కొనుగోళ్ళు చేయకపోతే మిల్లులు వద్ద అరిగోస పడ్డారని, ధాన్యానికి గిట్టుబాటు ధర లభించక కాంగ్రెసు పార్టీని గెలిపించిన రైతులకు కన్నీటి వ్యధలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా వేస్తున్నారని ఇప్పటికే మూడు సార్లు రైతులకు ఎగ్గొట్టారని గుర్తు చేశారు. బస్తా ఎరువు రూ260లకు ఇవ్వాల్సి ఉండగా రూ 380 పెట్టినా దొరకటంలేదని ఆరోపించారు. హైదరాబాదు లో నీటిమీద చూపిన ప్రజంటేషన్ లో మంత్రి, ముఖ్యమంత్రికి ఒకరికి ఒకరు సంబంధం లేకుండా మాట్లాడారని ఆరోపించారు. నియోజకవర్గంలోని అన్నీ మండలాల్లో కాంగ్రెస్ నాయకుల ఆగడాలను ప్రశ్నిస్తే సంభంధంలేని కేసులు పెట్టి పార్టీ మారాలని పోలీసు స్టేషన్ లో వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికిప్పుడు స్థానిక ఎన్నికలోస్తే అన్నీ గ్రామాల్లో బిఆర్ ఎస్ నాయకులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. అందుకే వారినిపార్టీ మారాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అక్రమ జివోలతో రాజకీయాలు సాగవని ధైర్యం ఉంటే ప్రజాస్వామ్యం పద్దతిలో పోరాడాలని సూచించారు.

పోలీసుల వేధింపులు కొనసాగితే లీగల్ గా పోరాడతాం అని హెచ్చరించారు. రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని వేధింపులకు పాల్పడ్డ అదికారులకు మిత్తి తో సహ చెల్లిస్తామని హెచ్చరించారు. బీసీల రిజర్వేషన్



పేరుతో బీసీల ను వాడుకుంటున్నారని విధివిధానాలు లేని బీసీ రిజర్వేషన్ అంతా ట్రాష్ అని కొట్టిపారేశారు. రానున్న స్థానిక ఎన్నికలకు క్యాడర్ అంతా సిద్దంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు . ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, చీకూరి రాజారావు , సుందరయ్య, అద్దంకి సైదేశ్వర రావు , షైక్ హుస్సేన్ మియా , నందిగం వీరబాబు , షైక్ మోలానా , నిడిగొండ నారాయణ , ధనమూర్తి , వీరన్న , గరిడేపల్లి మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, కడియం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

మిర్యాలగూడ. జులై 12 ప్రభాతవార్త:

వికలాంగుల సంక్షేమం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి ( వీహెచ్పీఎస్) జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్న యాదవ్ అన్నారు. శనివారం స్థానిక ఆర్య సమాజ మందిరంలో సంఘం రాష్ట్ర నాయకులు ఎండి అహ్మద్ ఖాన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు చేయూత పథకం కింద ..6,000 పెన్షన్, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15 వేల రూపాయల పెన్షన్, కొత్త పెన్షన్ల మంజూరి, ఇందిరమ్మ ఇండ్ల మంజూరీలో ఐదు శాతం రిజర్వేషన్ అమలకు నిర్దేశించిన జీవోను వెంటనే అమలు చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఈనెల 14న జిల్లా జిల్లా కేంద్రంలో వికలాంగుల చేయుట పెన్షన్ దారుల జిల్లా సదస్సు జరుగుతుందని, ఈ సదస్సుకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నందున వికలాంగులందరూ అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం



చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైద సత్యం మాదిగ. బిజెపి జనరల్ సెక్రెటరీ ఎడ్ల రమేష్. మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు కసిరెడ్డి చైతన్య రెడ్డి. మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు. వీరబోయిన సైదులు. పాల్వాయి సుధాకర్. నగేష్. శీలం సైదులు. నసీరుద్దీన్ బాబా. సైదులు.ఎండి ఇబ్రహీం. ఖలీమ్. ఎల్లయ్య. ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీసీలకు తీవ్ర అన్యాయం

మిర్యాలగూడ: జూలై 12 ప్రభాతవార్త

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని , తక్షణమే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఎత్తివేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కల్పించి కేంద్రం బడుగులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఈ రిజర్వేషన్ల వల్ల ఉపాధ్యాయ పోస్టుల ఎంపికలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీల కంటే తక్కువ మార్కులు వచ్చిన అగ్ర కులాల వారికి ఉపాధ్యాయ పోస్టులు అర్హత సాధించారన్నారు. బాసర ఐఐటీలో పదవ తరగతి మార్కుల ఆధారంగా



ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కేటగిరిలో 564 మార్కులకు సీడిఎఫ్ రిజర్వేషన్ల వారు కటాఫ్ అయితే బీసీఏ వారికి 571 డిసిబి 578 తక్కువ మార్పులతో అగ్రవర్ణాలు సీట్లు బతుకుతుండగా సామాజిక ఆర్థిక వివక్షకు గురైన ఎస్సీ ఎస్టీ బీసీ పిల్లలు ఎక్కువ మార్కులు వచ్చిన సీట్లను కోల్పోతున్నారన్నారు. తక్షణమే ఈ డబ్ల్యూ ఎస్ కోటా రద్దు చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు బంటు వెంకటేశ్వర్లు. ఎర్రబెల్లి దుర్గయ్య. నాగేశ్వరరావు. శేఖర్.నాగరాజు.బంటు సైదులు తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు రిజర్వేషన్ల ఘనత కాంగ్రెస్ దే

బీబీనగర్, జూలై 12 ప్రభాతవార్త:



స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, కార్యకర్తలు ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గోలి పింగళి రెడ్డి మాట్లాడుతూ బీసీలకు రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించడంలో అన్ని పార్టీలు మోసం చేశాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం మాటకు కట్టుబడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిందన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, పాక్స్ డైరెక్టర్ లక్ష్మయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ లు గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీ టం టం లక్ష్మయ్య, మాజీ వార్డు సభ్యులు బెంద ప్రవీణ్, సామల వేణు, రొడ్డ శ్రీనివాస్, నెల్లుట్ల శ్రీశైలం, మంగ లింగేష్, దాతరి రవి, నరసింహారెడ్డి, గోరుగంటి నరేష్, మహేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు టంటం జహంగీర్, తాళ్ల జంగయ్య,కాసుల సత్యనారాయణ, సుధాకర్, రాళ్ల బండి వెంకటేష్ గౌడ్, నారగోని మహేష్ గౌడ్, మంగ అశోక్, పంజాల శ్రీనివాస్ గౌడ్ కాసుల రఘునందన్ గౌడ్, ఎండి మోయిన్, పొట్ట వెంకటేష్, యువజన నాయకులు పంజాల వేణు గౌడ్, వేణు గౌడ్, సాయి గౌడ్ పొట్ట శరత్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

రామన్నపేట, జూలై 12 ప్రభాతవార్త





మండల కేంద్రంలో ని ఎస్సి బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని వండిన భోజనాన్ని పరిశీలించారు. ప్రతిరోజు సాయంత్రం స్నాక్స్ పెట్టడం లేదని విద్యార్థులు ఫిర్యాదు చేయగా ప్రతిరోజు క్రమం తప్పకుండా స్నాక్స్ విద్యార్థులకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు కొత్త స్కూల్ డ్రెస్సు లు వచ్చాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. . ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ హనుమంతరావు వాటిని త్వరలో రిపైర్ చేయిస్తానని విద్యార్థులకు భరోసానిచ్చి ఆడుకోవడానికి కూడా గేమ్స్ కిట్లయిన క్యారం బోర్డులను, చెస్ బోర్డులను, వాలీబాల్ ను పంపిస్తారని విద్యార్థులతో తెలిపారు. హాస్టల్లో మంచినీటి ఫిల్టర్ పనిచేయడం లేదని తెలుసుకొని వెంటనే మరమ్మత్తులు చేయించాలని సంబంధిత వార్డెన్ కు సూచించారు హాస్టల్లో ఉండే కోమల్ అనే విద్యార్థి పుట్టినరోజు అని తెలుసుకొని చాక్లెట్లు ఇచ్చి విద్యార్థి చేత హాస్టల్ విద్యార్థులందరికీ చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు బాగా కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని, ఆ స్థాయిలో ఉంటే మీ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సంతోషిస్తారని, ఈ సంవత్సరం 10వ తరగతి లో మంచి మార్కులు సాధించిన వారికి సైకిల్స్ అందజేస్తామని తెలిపారు. అందుకే ఇప్పటి నుండే మీరంతా శ్రద్ధతో చదువుపై దృష్టి ఉంచి మంచి మార్కులు తెచ్చుకోవాలని చెప్పారు.

## మిర్యాలగూడ వార్త

# బీసీ రిజర్వేషన్ల పెంపు పట్ల సీఎం కి కృతజ్ఞతలు

మిర్యాలగూడ. జులై 12 ప్రభాతవార్త



తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తేవడం పట్ల బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు పట్ల శనివారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు పేర్కొన్నారు.2 బీసీ రిజర్వేషన్ల అమలు ద్వారా తెలంగాణ రాష్ట్రం యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రిజర్వేషన్ల సాధన పితామహుడు ఆర్. కృష్ణయ్య సారద్యంలో బీసీల సంక్షేమం కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# నేడు విద్యుత్ అంతరాయం

మిర్యాలగూడ. జులై 12 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం యాద్గార్పల్లి గ్రామంలో కొత్త సబ్ స్టేషన్ కు వచ్చే 33కేవీ లైన్, ఇండస్ట్రియల్ ఫీడర్ లైన్ ఎరెక్షన్ పనుల్లో భాగంగా నేడు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు మిర్యాలగూడ రూరల్ ఏ ఈ అమర్ సింగ్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ 2 పరిధిలో ఉన్న మిల్లులకు ఉదయం 9నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరపరా నిలిపివేయబడుతుందని, గృహ, వాణిజ్య, వ్యవసాయ, పరిశ్రమల వినియోగదారులు సహకరించాలని కోరారు.

# మంత్రులు పొన్నం, కోమటిరెడ్డిలకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే వేముల



నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 12

నల్గొండ జిల్లాలో ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభంతో పాటు,పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెళుతున్న తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,తెలంగాణ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్‌లకు మార్గమధ్యలో నార్కెట్‌పల్లి లోని వివేరా హోటల్ వద్ద ఘన స్వాగతం పలికారు నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశం.శనివారం మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, జిల్లా, నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలతో కలిసి వారికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాలను అందజేశారుదీంతో స్థానిక నాయకుల్లో ప్రజల్లో హర్షాతిరేకాలు వెల్లివిరిశాయి.తమ గ్రామానికి గుర్తింపుగా నిలిచిన డిపో పునరుద్ధరణతో మండల నియోజకవర్గ అభివృద్ధి కూడా పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో దూదిమెట్ల సత్తయ్య యాదవ్,బండ సాగర్ రెడ్డి, వడ్డె భూపాల్ రెడ్డి,పాశం శ్రీనివాస్ రెడ్డి,ఐతరాజు యాదయ్య, సట్టు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల్లో బీసీ మహిళలదే అగ్రస్థానం

హుజూర్ నగర్ టౌన్, జూలై 12, (ప్రభాతవార్త) :

ఉమ్మడి రాష్ట్రం తో పాటు తెలంగాణ ఉద్యమంలో మహిళలదే అగ్రస్థాన మని హుజూర్ నగర్ నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాస్ అన్నారు. శనివారం హుజూర్నగర్ పట్టణంలోని పద్మశాలి భవనంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా కమిటీ నియామక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం మేళ్లచెరువు పట్టణ మహిళా అధ్యక్షురాలుగా ఆలేటి నవ్య, మేళ్లచెరువు 14వ వార్డు మహిళ అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లుగా కంచి అమ్మాజీ, ప్రధాన కార్య దర్శిగా లంకె మల్ల సీతమ్మ, అలాగే హుజూర్నగర్ మండలం గోపాలపురం గ్రామం 7వవార్డు మహిళ అధ్యక్షు రాలు గా వెలిశెట్టి కుమారి, మున్సి పాలి టీ పరిధిలో 13వ వార్డు మహి ళా అధ్యక్షురాలుగా కుమ్మరి కుంట్ల లలిత, 14వ వార్డు మహిళా అధ్యక్షు రాలుగా సురభి వాణి, 15వ వార్డు మహిళా అధ్యక్షురాలుగా, ముత్యం నాగమణి, 16వ వార్డు మహిళా అధ్యక్షురాలుగా చందాల ఉమ, 17వ వార్డు మహిళా అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులుగా, కంబాల సీతమ్మ, తెల్లమల్ల సంధ్య, 19 వ వార్డు మహిళా అధ్యక్షు రాలు గా చీళ్ల సీతా, నియమిస్తూ ని యామక పత్రాలు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో జరిగిన అన్ని ప్రజా ఉద్య మాలను పరిశీలిస్తే విజయవంతమైన ప్రతి ఉద్య మం లో మహిళలు ఉద్య మానికి వెన్నుదన్నుగా గెలిచారని అన్నారు. అలాంటి మహిళలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాల్సి న అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి బీసీలకు 56!! రాజకీయ రిజర్వేషన్ కల్పించి అందు లో సగభాగం బీసీ మహిళలకు కేటా యించి వాళ్లను రాజకీయంగా ప్రోత్స హించాలని, దేశవ్యాప్తంగా అస్తిత్వ ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయని ఇది ఆహ్వా నించ తగ్గ పరిణామం అని ఇటీవల కాలం లో ఎంఆర్పిఎస్ మాదిగ రిజ ర్వేషన్ కొరకు సుప్రీంకోర్టు సూచన మేరకు వారికి పూర్తి న్యాయం జరి గిందని అలాగే బీసీలకు కూడా న్యా యం జరిగేంతవరకు మడమ తిప్పని పోరాటం కొనసాగిస్తామని దేశ వ్యా ప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలని కలుపుకొని ముందుకు కొనసాగుతామన్నారు. సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణలోనూ, రాజకీయాల్లో నీతి నిజాయితీ స్వచ్ఛ త పారదర్శకతలు చూపించడం లో మహిళలు



నిర్మాణాత్మక పాత్ర పోషిం చాలని ప్రపంచ దేశాలలో మన దేశం ఆదర్శ వంతంగా దేశంగా నిలబడాలం టే మహిళలు అన్ని రంగాల్లో రాణిం చా లని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటే శ్వర్లు, మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు చేపూ రి నరసింహాచారి, నాయకులు కోల పాటి వెంకటేశ్వర్లు, కడియాల అశోక్, ఒరుగంటి మధు, కాలువ వెంకటేశ్వర రావు, ఎరగాని గురుస్వామి, తెల్ల మేక ల నరేష్, ఉప్పతల లక్ష్మ ణ్, కర్నే కృష్ణ, శెట్టి శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు రావినూ తల ఇందిరమ్మ, కొత్తూరి బ్రహ్మచారి, వట్టి కూటి శ్రీనివాస్ గౌడ్, యూత్ అధ్యక్షులు గంజి శివ, కొట్టు శేఖర్, మేకల సైదయ్య, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, సుకన్య, ముత్యం నాగరాజు, చందాల శ్రీనివాస్ , లంకె మల్ల వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.




## బిజెపి ఆధ్వర్యంలో గురుపూజోత్సవం



నేరేడుచర్ల జూలై 12 ప్రభాతవార్త

గురుపూజోత్స వాన్ని శనివారం బిజెపి కార్యాలయంలో పట్టణ మండల బిజెపి అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి ల అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు, వివిధ రంగాలలో ప్రముఖులను పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు, వ్యవసాయ రంగానికి చెందిన పోలిశెట్టి లక్ష్మీ ృ, విద్యారంగం నుండిపొరెడ్డి శ్రీరాంరెడ్డి, క్రీడారంగం నామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పత్రికారంగం తడకమళ్ల నరసింహ స్వామి, యోగ గురువు గన్నా నర్సయ్య, అర్చకత్వం ఇరువంటి శ్రీనివాస శర్మ, చిత్రలేఖనం ఇంజమూరి చందు, ఆరోగ్యశాఖ ఆశావర్కర్ నకెరకంటి యశోద, సన్నాయి మేళ్ళం కామల్లి ఎంకులు, గానకళ దొంతగాని వెంకటేశ్వర్లు, కోలాటం తాళ్ల ఇంద్రారెడ్డి, చేదక వృత్తి రువ్వ నరసయ్య , కార్మికరంగం వట్టె దేవమ్మ, రంగస్థల రంగం గొట్టె వెంకటేశ్వర్లు లను సన్మానించారుఈ కార్యక్రమంలో మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు పల్లెపంగు వీరబాబు, కాలం నాగయ్య, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, గంధం శావయ్య, బిజెపి రాష్ట్రనాయకులు బాల వెంకటేశ్వర్లు, ఉరిమళ్ళ రామ్మూర్తి, కార్యదర్శి బుస్సా విమల, మండల శక్తి కేంద్ర ఇన్ చార్జ్ లుఆకుల జగతయ్య, నందిపాటి హిందూజా, పుల్లెంల సతీష్, బూత్ అధ్యక్షులు చెంచల కిరణ్, పట్టణ, మండల నాయకులు నారద మోహన్ రెడ్డి, వినయ్, కృష్ణవేణి, ఆఫీస్ ఇన్ చార్జి దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పదవీ విరమణ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

నేరేడుచర్ల,జూలై 12 ప్రభాతవార్త

ఉద్యోగం చేసి పదవీ విరమణ పొంది దీర్ఘ కాలికంగా అపరిష్కృతంగా ఉన్న విశ్రాంత ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నేరేడుచర్ల రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 15 నెలలుగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావడం లేదని, దీంతో కుటుంబ పోషన భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధాప్య వయస్సులో తమ జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆటలు ఆడుకోకుండా తమకు రావాల్సిన బెనిఫిట్స్ ను వెంటనే అందజేయాలని కోరారు. ఉద్యోగ ఎమ్మెల్సీ, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు కూడా కనీసం ప్రశ్నించకపోవడం బాధాకరం అన్నారు. సమావేశంలో మంగయ్య, కృష్ణయ్య, సైదిరెడ్డి, యల్లమ్మ, వీరారెడ్డి, సైదులు తదితరులు ఉన్నారు.

## ఐఐటీ సీట్లు పొందిన విద్యార్థులకు సన్మానం

నేరేడుచర్ల జూలై 12 ప్రభాతవార్త




జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులతో సీటు సాధించిన విద్యార్థులను శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ సన్మానించింది. క్లబ్ అధ్యక్షుడు గుండెడ్డి సైదిరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ సేవా ధోరణితో ముందుంటుందని. ప్రతిభను ప్రోత్స హించేందుకు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు మద్దతుగా నిలవడమే క్లబ్ లక్ష్యం అని అన్నారు.ఐఐటీ ఖరగ్పూర్ లో సివిఎఇ సీటు పొందిన బట్టు ఆశితవల్లి, ఐఐటీ మద్రాస్లో మెకానికల్ ఇంజినీరింగ్ సీటు పొందిన రమావతి సుకుమార్, ఐఐటి బాసర సీటు పొందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్దిన్నె పాఠశాలకు చెందిన సద్దల గీతిక లను అభినందించారు.నిరుపేద కుటుంబానికి చెందిన గీతిక కు లయన్స్ క్లబ్ తరపున రూ. 8000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈకార్యక్రమంలో జిల్లా చైర్మన్లు బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, ఎల్ శ్రీనివాసరావు, షేక్ యూసుఫ్, సరికొప్పుల నాగేశ్వరరావు పో రెడ్డి శ్రీరామ్ రెడ్డి, కందిబండ శ్రీనివాస్ రావు, గుండా సత్యనారాయణ పాల్గొన్నారు.

## నిరుపేదల అభ్యున్నతే మంత్రి ఉత్తమ్ లక్ష్యం

నేరేడుచర్ల జూలై 12 ప్రభాత వార్త



నిరుపేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే రాష్ట్ర పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి లక్ష్య మణిఅని పాలక వీడు మాజీ జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ అన్నారు. శనివారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ పాలకవీడు మండలం బెట్టేతండా గ్రామానికి చెందిన మాలోత్ వినోద్ కు 60 వేల రూపాయలు,బానోతు సైదా 60 వేల రూపాయలు, మాలోతు సరోజ 37 వేలు,బండావత్ రవి 35 వేలు మంజూరి కాగా పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధితో పాటు వ్యక్తిగత ఇబ్బందులకు కూడా నేనున్నానంటూ మంత్రి ఉత్తమ్ సహాయ సహకారాలు అందిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాండావత్ శివాజీ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండావత్ నగేష్, మార్కెట్ డైరెక్టర్ బండావత్ శ్రీను , బాలాజీ, నాగయ్య, కిషన్, రమణ, విక్రం, వినోద్, మధు పాల్గొన్నారు.

## జిల్లా సదస్సు ను విజయవంతం చేయాలి

హుజూర్ నగర్ టౌన్, జూలై 12, ప్రభాత వార్త :



ఈనెల 14న సూర్యాపేట జిల్లా కేంద్రంలో గాలి వీరయ్య, వీరభద్ర మ్మ ఫంక్షన్ హాల్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వ ర్యం లో నిర్వహించే చేయూత పెన్షన్ దారులు జిల్లా సదస్సును విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్య దర్శి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి గడ్డం కాసిం అన్నారు. శనివారం ఇక్కడ ఇంద్రాల పిచ్చయ్య, పునుగుపా టి లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వ హించిన సమావేశంలో మాట్లాడుతూ వికలాంగుల పెన్ష న్ రూ 4,016 నుంచి రూ 6,016 పెంచాలని , ఆసరా పెన్షన్ దారులైన వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళ లు కల్లుగీత కార్మికులకు రూ 2016 రూపాయల నుండి రూ 4016 లకు రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. సూర్యాపేటలో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సు కు మంద కృష్ణ మాదిగ హాజరు హాజరు కాను న్నారని మండల చేయూత పింఛన్ దారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్,వికలాంగుల హక్కు ల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్య క్షులు గిద్దె రాజేష్, నాయకులు కాలం శ్రీనివాసరావు, బంటు పుల్లయ్య గౌడ్, వల్లెపు రూప రా జీ, ఇసాక్, చేజర్ల వెంకటేశ్వర్లు, చింత్రాల వెంకటేశ్వర్లు, బసవోజు నాగ చారి, తారాబాయి, కంకణా ల వీరలక్ష్మి ృ, ఉండేటి ప్రశాంతి, బంగారు రామకృష్ణ , హుస్సేన్, నరసింహారావు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారులు కాటాలు, తూకాలు పట్ల న్యాయంగా వ్యవహరించాలి



మేళ్లచెరువు జూలై 12 ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం తూనికలు, కొలతలు శాఖ అధికారులు అన్ని గ్రామాలలో గల రేషన్ దుకాణములు కాటాలు, తూకాలు, పలు రకాల వ్యాపారుల దుకాణములలో కాటాలు, తూకాలు పరిశీలించారు. ఈ సందర్భంగా తూనికల, కొలతలశాఖ జిల్లా అధికారి చిట్టిబాబు మాట్లాడుతూ వ్యాపారులంతా కాటాల పట్ల, తూకాల పట్ల న్యాయంగా వ్యవహరించాలని, ప్రజలకు తూకాల విషయంలో నష్టం చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమాల లో తూనికల, కొలతల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ పట్ల బీసీ కులాల హర్షం

మఠంపల్లి జూలై 12 ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో మరియు విద్య ఉపాధి అవకాశాలలో 42!! రిజర్వేషన్ కల్పించేందుకు తెచ్చిన ఆర్డినెన్స్ కు మద్దతుగా శనివారం మండల కేంద్రంలోని లక్ష్మీ ృనరసింహ ఫంక్షన్ హాల్ లో బీసీ ముఖ్య నాయకులు సమావేశం జరిగింది ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని క్యాబినెట్లో తీర్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు అనంతరం ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఈ ఆర్డినెన్స్ సఫలీకృతం అయ్యేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరియు ప్రతిపక్ష పార్టీలు చిత్త శుద్ధి పాటించి బీసీలకు రాజకీయ విద్య ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సహకరించాలని కోరారు స్వతంత్రం వచ్చి ఇన్నేళ్ల అయిన ఇంకా బలహీనవర్గాలుగా అణగారిన వర్గాలుగా ఉన్నాయంటే సిగ్గుపడవలసిన విషయమని బీసీలు ఎప్పుడైతే రాజకీయంగా ఆర్థికంగా ఎదుగుతారు అప్పుడే బహుజన వర్గాలు బలమైన వర్గాలుగా కీర్తించబడతాయని పేర్కొన్నారు ఇకపై బహుజన రాజ్యాధికార దిశగా చట్టసభల్లో బీసీలు ప్రాతినిధ్యం వహించే వరకు బీసీలు ఐక్యంగా పనిచేస్తామని బిసి ఉప కులాల ఐక్యవేదికగా పిలుపునివ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో వల్లపు దాసు మహేష్ గౌడ్ కంటూ లక్ష్మయ్య భద్రం రాజు రామారావు మళ్లీ కంటి బుచ్చయ్య భువనగిరి బాబు కర్నే వెంకటేశ్వర్లు జాల కిరణ్ వల్లబ్దాస్ హనుమంతు తవిడ బోయిన జోష్ జూలు వెంకటేశ్వర్లు వి జోష్ గౌడ్ కంటూ గోపి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మరోసారి మోసం చేసేందుకు కొత్త డ్రామాకు తెరలేపిన ప్రభుత్వం

రాజాపేట, జూలై 12 (ప్రభాతవార్త)
ఆర్డినెన్స్ పేరుతో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త డ్రామాకు తెరలేపిందని రాజపేట మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆరోపించారు. రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ అధ్యక్షతన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తూ ఓసీల సంఖ్యను పెంచుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను ఒక ఆట వస్తువుగా పరిగణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ సంధిల భాస్కర్ గౌడ్, తాజా



మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, యువజన అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్, జలసాధన సమితి అధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, బీసీ సంఘం మండల నాయకులు గోపగాని యాదగిరి గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, పట్టణ అధ్యక్షుడు బెడిదె వీరేశం, ఆత్మ డివిజన్ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్ రెడ్డి, మహేంద్ర యువసేన మండల అధ్యక్షుడు బిళ్ళకుదురు రాజు పిఏసిఎస్ డైరెక్టర్ మరల నాగరాజు, సీనియర్ నాయకులు అంకతి సుదర్శన్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొమ్ము పాండ్, కర్రె కనకయ్య, గంధ మల్ల సురేష్, యువ నాయకులు వరివడ్ల బాలకృష్ణ, విష్ణు, మోత్కుపల్లి బాలకృష్ణ పాల్గొన్నారు

# యాదగిరి గుట్ట వార్త



## సేవలందించిన శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం



రాజాపేట, జూలై 12 (ప్రభాతవార్త)
రాజపేట మండల కేంద్రానికి చెందిన శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం శనివారం యాదగిరిగుట్టలో సేవ చేశారు. ఉదయం 7 గంటల నుండి ప్రధాన ఆలయంలో 9 మంది మహిళల భక్త బృందం ఈ సేవలో పాల్గొన్నారు. ఏకరూప దుస్తులు గుర్తింపు కార్డులను ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాన ఆలయంలో స్వామివారి దర్శనానికి మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చే విఐపి, బ్రేక్ దర్శనం, ధర్మ దర్శనం సర్వ భక్తులకు దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో వెంకట్రావు ఆదేశాల మేరకు డిఇఓ దోర్బల భాస్కర శర్మ, ఆలయ ఏఈఓ జూసెట్టి కృష్ణ, సూపరిండెంట్ మహేష్ ల పర్యవేక్షణలో ఈ భక్త బృందం సేవలో పాల్గొన్నారు. ప్రధాన ఆలయంలోని గర్భాలయం ముందు, ఆండాళ్ అమ్మవారి ఆలయం వద్ద, ప్రధాన హుండీ వద్ద, ఎగ్జిట్ మార్గంలో, పలు క్యూ లైన్ ల వద్ద నిలబడి శ్రీ శ్రీమన్నారాయణ భక్తులు సేవలో పాల్గొన్నారు. శ్రీ స్వామివారికి, దర్శించుకునే భక్తులకు సేవలు చేయడం చాలా ఆనందాన్ని కలిగించిందని అవకాశం వచ్చినప్పుడల్లా తప్పకుండా సేవలో పాల్గొననున్నట్లు రాజాపేట శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం తెలిపారు. దేవస్థాన అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. ఉప్పల స్వప్న, నాళ్ళ పద్మ, బీర్ల భాగ్యలక్ష్మి గృ, రేపాక భాగ్యలక్ష్మి గృ, పెంట రజిత, మిట్టపల్లి పుష్ప, చామకూర అరుణ, జె.రజిత, టి. సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. ప్రతి శనివారం రాత్రి రాజపేటలోని మహిమ నేత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సహస్ర నామార్చనలు చేస్తున్న శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం స్వామివారి ఆలయంలో సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు. శ్రీ శ్రీమన్నారాయణ భక్తబృందం అందించిన సేవల పట్ల ఆలయ అధికారులు అభినందనలు తెలిపారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

తుర్కపల్లి, జూలై 12 (ప్రభాత వార్త)
తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పుట్ట ఐలయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి పల్లె పహాడ్ మాజీ సర్పంచ్ సొక్కుల మోహన్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పుట్ట కృష్ణ ,పుట్ట మల్లేష్ ,పుట్ట ఆంజనేయులు ,జర్నలిస్టులు పెండెం రవి, ఆరే

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

తుర్కపల్లి, జూలై 12 (ప్రభాత వార్త)



ములకలపల్లి గ్రామానికి చెందిన గడ్డమీద శ్రీకాంత్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి బాలు యాదవ్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి ,డాక్టర్ బాలయ్య ,ప్రవీణ్, ఐలేష్ పాల్గొన్నారు

## శ్రీ స్వామివారి సేవలో డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి



యాదగిరిగుట్ట, జూలై 12 (ప్రభాతవార్త)
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ డాక్టర్ జి.చంద్రశేఖర్ రెడ్డి శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ప్రధానాలయంలో స్వయంభువుల దర్శనం చేసుకోగా ఆలయ మర్యాదలతో అర్చక స్వాములు అధికారులు స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలోని అంతరారంలో శ్రీ స్వామివారి వద్ద అష్టోత్తర పూజలను అర్చక స్వాములు నిర్వహించారు. ఆలయ ముఖ మంటపంలో ధ్వజస్తంభ దర్శనం సువర్ణ పుష్పార్చన మూర్తుల దర్శనం చేసుకొని సువర్ణ పుష్పార్చన చేశారు. వేద ఆశీర్వచనం మంటపంలో అర్చక బృందం వేద ఆశీర్వచనం చేసి సత్కరించగా ఆలయ అధికారులు అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు. స్వామి వారి దర్శనం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి లు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. డీఈఓ దోర్బల భాస్కర్ శర్మ, రాజన్ బాబు, ఆర్ఐ శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పుడు నాటే మొక్కలు భావితరానికి ఫలాలను అందిస్తాయి

తుర్కపల్లి ,జూలై 12 (ప్రభాత వార్త)
ఇప్పుడు నాటే మొక్కలు రేపటి భావితరానికి ఫలాలు అందిస్తాయని జిల్లా నాబార్డ్ డీడీఎం రవీందర్ నాయక్ అన్నారు. శనివారం గోపాల్పూర్ గ్రామంలో నాబాడు సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తల్లి పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాబార్డ్ ఏర్పడి 44 సంవత్సరాలు అయిన సందర్భంగా తల్లి పేరు మీద మనం ప్రతి ఒక్కరం ఒక మొక్క నాటి మన తల్లి మీద ఉన్న ప్రేమను మొక్కపై చూపించి పెంచాలన్నారు. వాటర్ షెడ్ లో పెంచిన మొక్కలు రేపటి భావితరానికి పనులను అందిస్తాయన్నారు వాటర్ షెడ్డు పండ్ల వల్ల భూగర్భ జలాలను పెంచడమే కాకుండా భూమి కూత వ్యవసాయ ఉత్పత్తులను పెంచుటకు ఆధునిక పంటలను పండించుటకు మంచి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారి సంస్థ ప్రోగ్రాం మేనేజర్ మారపాక వెంకట్, మల్లేష్, చిన్న లక్ష్మాపూర్ వాటర్ షెడ్ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, భీమరి కుమార్, లలిత, నారం పెద్దలు, కొమరయ్య, నర్మదా, ఉజందర్, మోత్కుపల్లి నర్సింలు, రైతులు పాల్గొన్నారు

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ హర్షణీయం

ఆలేరు జూలై 12 (ప్రభాతవార్త)



కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ సర్కార్ ఎన్నికల్లో రిజర్వేషన్ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం అభినందనీయమని కాంగ్రెస్ మండల నాయకులు బుగ్గ నవీన్ అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీ లకు పెద్ద పీట వేయాలనే ఉద్దేశ్యం తో కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా దేశంలో ఎక్కడ లేని విధంగా కులగణన చేసి బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీ తీర్మానం చేసి రాష్ట్రపతి కి పంపిన ఇంకా స్పందన లేకపోవడంతో నిన్న జరిగిన తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించడం హర్షణీయం అని, దీని ద్వారా బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థం అవుతుందని అన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం ప్రత్యేక ఆర్డినెన్స్ నిర్ణయానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రులకు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కి కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఆలేరు నియోజకవర్గ బీసీ ల పక్షాన ధన్యవాదాలు తెలిపారు

## పోగొట్టుకున్న పర్సును అందించిన హోంగార్డు శ్రీశైలం

యాదగిరిగుట్ట, జూలై 12 (ప్రభాతవార్త)



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి వచ్చిన ఖమ్మం జిల్లా భక్తురాలు పోగొట్టుకున్న డబ్బులు, విలువైన గుర్తింపు కార్డులు ఉన్న పర్సును హోంగార్డు శ్రీశైలం అందజేసి తన నిజాయితీని వృత్తి ధర్మాన్ని చాటుకున్నారు. శనివారం శ్రీ స్వామి వారి దర్శనమనంతరం కొండ కింద ప్రసాద వితరణ కేంద్రం వద్ద భోజనం చేస్తున్న సమయంలో ఖమ్మం జిల్లా కు చెందిన కృష్ణవేణి భక్తురాలు తన పర్సు ను పోగొట్టుకున్నారు. ఆ సమయంలో విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డు శ్రీశైలం పర్సు ను తీసుకొని పోగొట్టుకున్న భక్తురాలు వివరాలు సేకరించి తిరిగి అందజేశారు. పర్సులో పదివేల రూపాయల నగదు, విలువైన గుర్తింపు కార్డులు ఉన్నట్లు భక్తురాలు తెలిపింది. నిజాయితీని చాటి, వృత్తి ధర్మం పాటించిన హోంగార్డు శ్రీశైలం ను ప్రత్యేకంగా అభినందించారు.

## బీసీలకు రిజర్వేషన్ ఆర్డినెన్స్ పట్ల సంబరాలు

రాజాపేట,జూలై 12 (ప్రభాతవార్త)



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ శనివారం రాజపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. రాజాపేట మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, ఇంచార్జి ఖాలీద్ అహ్మద్ ల ఆదేశాల మేరకు మంత్రి వర్గ సమావేశంలో బీసీ లకి స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని చారిత్రాత్మక ఆర్డినెన్స్ ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, జిల్లా ఇంచార్జ్ దుబ్బాక చంద్రిక, కొత్తకురుమ యశ్వంత్, ఆలేరు అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు మంగ కిరణ్ ల పిలుపుమేరకు రాజాపేట మండల కేంద్రంలో , మల్లికార్జున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షుడు కటకం ప్రశాంత్, కటకం గణేష్, కలకుంట్ల సంపత్, లాలి, అశోక్, బాలాజీ, సాయి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెనకబడినతుంగతుర్తి నియోజకవర్గానికి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

తుంగతుర్తి. జులై 12. ప్రభాతవార్త




తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడిందని ఈనెల 14వ తారీఖున నియోజకవర్గంలో నిర్వహించేటటువంటి ముఖ్యమంత్రి సభలో విద్యా వైద్య రవాణా సదుపాయాలు కల్పించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు .సాగునీటి రంగంలో కూడా వారాబంది విధానాన్ని రద్దుచేసి రైతులకు నిత్యం సాగునీరు అందించేలా కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో ఒక్క ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృత్తి విద్యా కళాశాల లేదని తుంగతుర్తి 100 పడకల ఆసుపత్రికి పూర్తి నిధులు కేటాయించి దానికి అనుగుణంగా నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని నియోజకవర్గ కేంద్రాన్ని రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మోత్కూర్ ను కూడా రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలన్నారు. నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేసి నిధులు కేటాయించకుండా ఉన్నారని ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు నిధులు కేటాయించి పనులు చేపట్టాలన్నారు .తిరుమలగిరి పట్టణంలో మినీ బస్ డిపోను ఏర్పాటు చేయాలన్నారు .మోత్కూర్ లో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలన్నారు .రుద్రమ చెరువును రిజర్వాయర్ చేస్తానన్న హామీని నిలబెట్టుకోవాలి అన్నారు .ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుచేసి యువత ఉపాధి కల్పించాలని కోరారు .ప్రసిద్ధపనిగిరి బౌద్ధ క్షేత్రానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు .నియోజకవర్గంలోని అనేక అంతర్గత రహదారులు అద్వాన పరిస్థితిలో ఉన్నాయని అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం కూడా లేదని వెంటనే రహదారుల నిర్మాణం పూర్తి చేసి అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చిన ప్రజలకు బియ్యం ఉచితంగా ఇచ్చేది మాత్రం కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు ,గాజుల మహేందర్ ,మండల ప్రధాన కార్యదర్శి సంకృ నాయక్ ,పూసపల్లి శ్రీనివాస్ ,పొడేటి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## పేదింటి బిడ్డ ప్రవేశ పరీక్షల్లో మెరిశాడు

మోతె జూలై 12 ప్రభాత వార్త..

మండలంలోని మామిల్లగూడెం గ్రామానికి చెందిన పేదింటి విద్యార్థి షేక్ సోయబ్ మాలిక్ చదువులో సత్తా చాటుతూ పలువురికి ఆదర్శంగా నిలిచాడు. అదే గ్రామానికి చెందిన నాగుల్ మీరా చిన్న కుమారుడైన మాలిక్ స్థానిక శ్రీ వెంకటేశ్వర విద్యాలయం ఐదో తరగతి చదివాడు. ఆరో తరగతిలో ప్రవేశం కోసం జవహర్ నవోదయ విద్యాలయం, ఆల్ ఇండియా సైనిక్, స్టేట్ సైనిక్ స్కూల్, మహాత్మా జ్యోతి బాపూలే బీసీ గురుకులాల్లో ప్రవేశం పొందేందుకు ఆన్లైన్లో దరఖాస్తు చేశాడు. అన్ని పరీక్షల్లో సత్తా చాటి ఎంపికయ్యాడు. జవహర్ నవోదయ విద్యాలయంలో చేరనున్నట్లు వారి తల్లిదండ్రులు తెలిపారు. నవోదయలో సీటు సాధించాలంటే పోటీ ఎక్కువే. అందులో నెగ్గి సీటు సాధించడం పట్ల, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఐఏఎస్ కావాలనేది జీవిత లక్ష్యమని, సీట్ రావడం సంతోషంగా ఉందని మాలిక్ సంతోషం వ్యక్తం చేశాడు.



## నవోదయ ఫలితాలలో శ్రీ వెంకటేశ్వర విద్యార్థుల ప్రతిభ

..మోతె జూలై 12 ప్రభాత వార్త..

జాతీయస్థాయిలో జరిగిన నవోదయ విద్యాలయాల ప్రవేశ పరీక్షా ఫలితాలలో మండలంలోని మామిళ్లగూడెం లోని శ్రీ వెంకటేశ్వర విద్యాలయంలోని తమ విద్యార్థులకు మొత్తం 26 నవోదయ సీట్లు సాధించినట్లు కరస్పాండెంట్ జానీమియా తెలిపారు .202526 విద్యా సంవత్సరానికి గాను 26 నవోదయ సీట్లు, 28 ఆల్ ఇండియా సైనిక్ సీట్లు, 20 ఏకలవ్య దితీళీని సీట్లు 100 కు పైగా గురుకుల సీట్లను కైవసం చేసుకున్నామని ఈ సందర్భంగా తెలియజేసారు. గత 33ఏళ్ళుగా జాతీయ స్థాయిలో జరిగే సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థ లో శిక్షణ తీసుకున్న విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు, ర్యాంకులను సాధిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను కరస్పాండెంట్ జానిమియా సన్మానించారు.

## సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

నూతనకల్.జూలై 12 ప్రభాత వార్త...



ఈనెల 14న తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యాస జనతా రెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట ్లాడుతూ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అవ ప్రతి కార్యకర్త ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. సీఎం బహిరంగ సభకు మండలం నుండి ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు..

## సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను అడ్డుకుంటాం

తుంగతుర్తి . జూలై 12. ప్రభాత వార్త.



. తాటిచెట్ల పై నుండి పడి మరణించిన గీతా కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందాల్సిన రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా అందడం లేదని రాష్ట్ర విద్యార్థి సంఘం నాయకుడు మల్కాపురి శ్రీకాంత్ గౌడ్ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని కొత్తగూడెంలో గీత కార్మిక సంఘం నాయకులతో కలిసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఒక నెల రోజుల్లో పెండింగ్ గౌడ కులస్తుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇస్తామని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటి వరకు అందివ్వడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తిరుమలగిరి మండల కేంద్రంలో జూలై 14న జరిగే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఐదు లక్షల ఇవ్వాలని ఇవ్వని ఎడల పెద్ద ఎత్తున సీఎం రేవంత్ రెడ్డిని అడ్డుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిత్తలూరి కృష్ణమూర్తి ,గౌడ సంక్షేమ సంఘం నాయకులు వగలగాని వెంకన్న, వర్ధెల్లి లింగయ్య, సైదులు, భద్రం, అశోక్, కంట్లం, ఉప్పలయ్య, మల్లయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## యాదయ్య కుటుంబానికి అండగా నిలిచిన అశోక్ రెడ్డి

నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 12

ఇటీవల ఔరవాణి గ్రామంలో అనారోగ్యతో నారబోయిన యాదయ్య మరణించిన విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరుడు అశోక్ రెడ్డి వారి కుటుంబాన్ని ఫోన్ కాల్ ద్వారా పరామర్శించి వారికి కుటుంబానికి ఆర్థిక సహాయంగా చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీరుడు రామ్ రెడ్డి, నడిగోటి శేఖర్, ముక్కముల నాగరాజు, సింగం నర్సింహా చేతులమీదుగా రూ.10000/-పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిచడంతో పాటు భవిష్యత్తులో కూడా సహాయ సహకారాలను అందిస్తామని భరోసా కల్పించారు. శివరాత్రి మైపాల్, ముక్కముల ముత్యాలు, కల్లూరి రాజేందర్, కన్నెబోయిన సైదులు, దోటి యాదయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పరిశీలిన

తిరుమలగిరి జూలై 12 ప్రభాతవార్త నెల



14వ తేదిన తిరుమలగిరి లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ బందోబస్తు ఏర్పాటులో భాగంగా పార్కింగ్ ప్రదేశాలు, రోడ్డు మార్గాలు, ఎలిప్యాడ్ ప్రాంతం, గ్యాలరీలు, సభ ప్రాంగణం లవద్ద రక్షణ చర్యలు పరిశీలించారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి విధులు నిర్వర్తిస్తాము అన్నారు. ఏర్పాట్లకు సంబంధించి అదనపు ఎస్పీలు, డిఎస్పిలు, స్థానిక సిఐలు ఎస్ఐలతో కలిసి మాట్లాడుతూ బందోబస్తు నిర్వహణలో సలహాలు సూచనలు అందించారు, భద్రత విషయంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ఇతర శాఖలతో కలిసి సమన్వయం చేసుకొని రక్షణ కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ పునరుద్దరణ, సభకు వచ్చే వాహనాలను చూపిన పార్కింగ్ ప్రదేశంలో శ్రేణిలో పెట్టడం ముఖ్యమని అన్నారు. ఎస్పి వెంట అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, డి.ఎస్.పి లు ప్రసన్న కుమార్, నరసింహ చారి, సీఐ నాగేశ్వరరావు లు, ఎస్సై వెంకటేశ్వర్లు లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తాహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు మాయం

### పైసలు ఇస్తే పదిలం లేకుంటే మాయం

నాగారం జూలై 12 ప్రభాత వార్త

నాగారం మండల కేంద్రంలో నీ తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు ఫామ్స్ మాయమవుతున్నాయని మండల ప్రజలు దరఖాస్తుదారులు మండిపడుతున్నారు.కుటుంబ సభ్యులు నిర్ధారణ జనన ధ్రువీకరణ దరఖాస్తు లు విద్యార్థుల చదువుల నిమిత్తం ఆదయ దృవీకరణ కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల కొరకు అప్లై చేసుకోనీ మీ సేవ లో ఆన్లైన్ చేయించుకొని తహసిల్దార్ కార్యాలయం లో వచ్చి చూడగా దరఖాస్తు లు మయమవుతున్నాయి. దీంతో ప్రజలు దిక్కు తోచని పరిస్థితిలో మళ్ళీ మీ సేవ కు వెళ్లి మళ్ళీ దరఖాస్తు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పైసలు ఇస్తే మాత్రం దరఖాస్తు జాగ్రత్తగా ఉంచుతున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు.పైసలు ఇవ్వని వారి దరఖాస్తులు మాత్రం గాలికి వదిలి వేస్తున్నారు అని ప్రజలు వాపోతున్నారు.గతం లో పని చేసిన ఆర్ ఐ, ఎం పి ఎస్ వో లు ఇష్ట రాజ్యాంగ వ్యవహరించి వందల సంఖ్యలో దరఖాస్తులను తమ వద్ద ఉంచుకొని ఇబ్బందులకు గురిచేసినారని తహసిల్దార్ కార్యాలయం లో అసలు ఏమి జరుగుతుందని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు స్పందించి తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.

## వడ్డేంపూడి రమేష్ మృతి బాధాకరం'

' మోతె జూలై 12 ప్రభాత వార్త.



.మోతె మండలం లోని సర్వారం గ్రామానికి చెందిన వడ్డెంపూడి రమేష్ మృతి బాధాకరమని బి ఆర్ ఎస్ జిల్లా నాయ ఒకులు ఏలూరు వెంకటేశ్వర్ రావు, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు అన్నారు. శనివారం రమేష్ దశ దిన కార్యక్ర మంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు పల్స్ మాల్సూర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చలమర్ల శ్రీధర్, నాగరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించాలి

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 12 ప్రభాతవార్త*



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మైనార్టీలకు సముచిత ప్రాధాన్యత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మహ్మద్ రహీం షరీఫ్ అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ స్వర్గీయ వైఎస్ఆర్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు అన్ని రంగాల్లో సముచిత ప్రాధాన్యత కల్పించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నేటి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సైతం సముచిత ప్రాధాన్యత కల్పించి సర్పంచు, ఎంపిటిసి, జెడ్పీటిసి పదవులను కట్టబెట్టాలన్నారు.

## భూ భారతి ఫిర్యాదులను పరిష్కరించాలి

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 12 ప్రభాతవార్త*



భూ భారతి గ్రామ రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల ఫిర్యాదులను పారదర్శకంగా విచారణ చేపట్టి పరిష్కరించాలని చౌటుప్పల్ ఆర్డిఓ వి.శేఖర్‌రెడ్డి సూచించారు. శనివారం నారాయణపురం మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా భూ భారతి సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన అంశాలపై అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, డిటి మమత, సీనియర్ అసిస్టెంట్ జానయ్య, ఆర్ఐ జుబేర్, పాండు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అప్రకటిత విద్యుత్ కోతలను తొలగించాలి

*గుండాల ,జులై 12 ప్రభాతవార్త: :*

అప్రకటిత విద్యుత్ కోతలను ఎత్తివేయాలని మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గిరి కత్తుల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .శనివారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు . ఆరుగాలం చెమట ఓడ్చి పండించే వ్యవసాయ రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా వైపేల్యం చెందిందని ఆయన విమర్శించారు . గత వాన కాలంలో రైతులకు రైతు భరోసా నిధులను ఇవ్వకుండా ఎగవేసిన ప్రభుత్వం కనీసం యాసంగి సీజన్ లో పట్టాదారు పాస్ పుస్తకంలో పేర్కొన్న విస్తీర్ణం మేరకు రైతు భరోసా నిధులను విడుదల చేయకుండా అన్నదాతల ఉసురు పంచుకుందన్నారు .రుణమాఫీ పథకంలో ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో కనీసం 50 వేల రుణాలను మాఫీ చేయలేని దుస్థితికి దిగజారిందని ఆయన ఆరోపించారు. వ్యవసాయ రైతాంగానికి సరఫరా చేసే విద్యుత్తు సరఫరాకు ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఏబీ స్విచ్లు లేకుండా నేరుగా విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో అన్నదాతల నిండు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## రాంపల్లి భాస్కర్ అకాల మరణం తీరనిలోటు

*బొమ్మలరామారం జులై 12 ప్రభాతవార్త :*

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు సీనియర్ నాయకులు రాంపల్లి భాస్కర్ గౌడ్ అకాల మరణం తీరనిలోటు అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య అన్నారు శనివారం రాంపల్లి భాస్కర్ గౌడ్ పార్థివ దేహం పై పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. రాంపల్లి భాస్కర్ గ్రామంలో తనదైన శైలి తో గ్రామంలో ప్రతి పేద ఇంటికి వ్యాపార దృక్పథంతో కాకుండా సేవ చేయాలని ఆలోచనతో శుభ కార్యక్రమాలకు చావు కార్యక్రమాలకు టెంట్లు వేసి వారికి తోచినంతగా ఇస్తే తీసుకొని సేవ చేశారని గ్రామంలో మాజీ గుడి చైర్మన్ గా పనిచేసి మైసమ్మ తల్లి గుడి పునర్నిర్మాణంలో తనదైన పాత్ర వహించాడని తెలంగాణ ఉద్యమంలో అప్పటి జేఏసీ పిలుపు మేరకు ప్రతి కార్యక్రమాన్ని తూచా తప్పకుండా కొట్లాడి ధర్నాలు రాస్తారోకోలు చేశారని ఒక ఉద్యమ నాయకున్ని మంచి సంఘ సేవకున్ని కోల్పోయామని బొమ్మలరామారం మండల కేంద్రంలోని ప్రజలు అంటున్నారు వేలాదిమంది ప్రజల శోకసముద్రంలో అంతిమయాత్ర నడిచింది.. అనంతరం ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి రాంపల్లి భాస్కర్ గౌడ్ పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు

## గ్రామాలలో పారిశుధ్యం పై కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

*బొమ్మలరామారం జూలై 12 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని దృఢ సంకల్పంతో మొదటి దశగా గ్రామాలలో కొన్ని కుటుంబాలను ఎంచుకొని లబ్ధిదారులు ఇల్లుని మొదలుపెట్టి నడుస్తున్న పనులపై యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ భాస్కరరావు శనివారం మల్యాల బొమ్మలరామారం పెద్ద పర్వతాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి ని పరిశీలించారు అనంతరం మండల అభివృద్ధి కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి కుమార్ అధ్యక్షతన గ్రామ కార్యదర్శి మరియు మండల అధికారుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య పై ప్రత్యేక దృష్టి పెట్టాలని వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ఎక్కువగా వాపిస్తాయని అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఇందిరమ్మ ఇండ్లపై వాటి ప్రగతిపై ఎల్లప్పుడూ పై అధికారులకు తెలియజేయాలని లబ్ధిదారులు ఇంటి దగ్గరికి వెళ్లి పనులు ఎంతవరకు నడుస్తున్నాయో సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కారం చేసే విధంగా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాజా త్రివిక్రమ్ తాసిల్దార్ పి శ్రీనివాసరావు ఎంపీఓ శ్రీమాలిని మరియు గ్రామాల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు...

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తుంగతుర్తిలో అడుగుపెట్టే అర్హత లేదు

*తిరుమలగిరి జూలై 12 ప్రభాతవార్త.*



ఎన్నికల ముందు సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తుంగతుర్తి నియోజకవర్గంలో అడుగుపెట్టే అరతలేదని బిఆర్ఎస్ నాయకులు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు శనివారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీ ల పేరుతో420 హామీలను ఇచ్చి మాయమాటలతో అధికారం లోకి వచ్చిన రేవంత్ రెడ్డికి తుంగతుర్తి నియోజకవర్గంలో అడుగుపెట్టి అర్హత లేదని ఆయన చెప్పారు ఇచ్చిన గ్యారంటీలలో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని అని చెప్పారు తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చిన హామీలు కూడాహామీలు అమలు కాలేదని అని చెప్పారు తుంగతుర్తి నియోజకవర్గం లో రైతుబంధు రైతు రుణమాఫీ కళ్యాణ లక్షి ్మ అమలుక కావడం లేదని ఆయన అన్నారు అలాగే స్థానిక శాసనసభ్యుల మందుల సామేలు సొంత గ్రామం అడ్డగూడూరు మండలం ధర్మారంతో పాటు జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సొంత గ్రామం తాటిపాముఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్వంత శాలిగౌరారం గ్రామాల్లోనే నేటి వరకు ప్రభుత్వ పథకాలు అమలు కాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు ఈ విషయంపై తాను బహిరంగ విచారణకు సిద్ధమని అని చెప్పారు ఒకవేళ ఈ గ్రామాల్లో అన్ని పథకాలు అమలు అయినట్లయితే తాను రాజకీయాల నుండి తప్పుకుంటానని అన్నారు




## మైసమ్మ ఆలయంలో ఘనంగా బోనాల మహోత్సవాలు ప్రారంభం

*చౌటుప్పల్, జూలై 12 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో హైద్రాబాద్-విజయవాడ ప్రధాన జాతీయ రహదారి పక్కనే వెలసిన శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో బోనాల మహోత్సవాల్లో భాగంగా మొదటి రోజు శనివారం అఖండ దీపారాధన, పట్టు మన్ను తెచ్చు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎస్.మోహన్‌బాబు, ఆలయ చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డిల చేతుల మీదుగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేడుకల్లో ఆలయ ధర్మకర్తలు బుర్ర స్వామి, అత్తాపురం అంజిరెడ్డి, చిట్టంపల్లి జంగయ్య, కంచర్ల ప్రవీణ్‌రెడ్డి, సోమ రాఘవేందర్‌రెడ్డి, ఎలవర్తి రవీందర్, గుండ్ల అశోక్, ఎల్లంకి రమేష్‌చారి, సంగం యాదమ్మ, మల్లేవం, పకీరు గణేష్‌రెడ్డి, చేకూరి మహేష్, ఈడుదుల లింగస్వామి, పబ్బు కిరణ్‌గౌడ్, ఆలయ అర్చకులు శివప్రసాద్ వర్మ, సిబ్బంది ఎ.సత్తిరెడ్డి తదితరులున్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన మల్కాపురం మాజీ సర్పంచు ఓంప్రకాష్

*చౌటుప్పల్, జూలై 12 ప్రభాతవార్త*

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దండుమల్కాపురం గ్రామ బిఆర్ఎస్ కన్వీనర్‌గా ఎన్నికైన ముదిగొండ వెంకటేష్, కో-కన్వీనర్‌గా జొన్నగంటి గోపాల్, శిలువేరు వెంటకేశం, బుర్ర జంగారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ గుర్రం శివకుమార్, మల్కాగిజి శ్రీశైలం, యూత్ కన్వీనర్‌గా చామట్ల పరమేష్, ప్రచార కార్యదర్శిగా రాచర్ల వెంటకేశం, శివగౌడ్‌లను శనివారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అదే విధంగా మల్కాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచు బొంతల ఓంప్రకాష్, ఈదుల వెంకటేష్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి గులాబి కండువాలు వేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

*చౌటుప్పల్, జూలై 12 ప్రభాతవార్త*

భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ధరఖాస్తులను వేగంవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని చౌటుప్పల్ ఆర్డిఓ వెల్గ



శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన చౌటుప్పల్ తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. భూ భారతి రెవిన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిటి సిద్దార్థ తదితరులున్నారు.

## ఖబర్దార్ గాదారి కిషోర్.

*తిరుమలగిరి జూలై 12 ప్రభాతవార్త.*

తుంగతుర్తి నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయడానికి వస్తున్న మా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పై, స్థానిక శాసనసభ్యులు మందుల సామెలు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఖబర్దార్. సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్యాతి వెంకన్న యాదవ్ అన్నారు నీ హయాంలో తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడింది. అది గుర్తుపెట్టుకోవాలని ఆయన తెలిపారు ఇసుక దందా, భూదందాలతో కోట్లాది రూపాయల కొల్ల గొట్టావు. ఇది గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు గత ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు పరిధిలో 51 వేల ఓట్ల తో వోడగొట్టారు. ఓడిపోయామని అది గుర్తుపెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని ప్రజలు మా పక్షాన ఉండే అంత మెజార్టీతో ఎమ్మెల్యేను ఎన్నుకున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రాజెక్ట్ అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం. కమిషన్ లు అంటేనే బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయన తెలిపారు.

## బీసీలకు రిజర్వేషన్ల ఘనత కాంగ్రెస్

*బీబీనగర్, జూలై 12 ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, కార్యకర్తలు ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గోలి పింగళి రెడ్డి మాట్లాడుతూ బీసీలకు రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించడంలో అన్ని పార్టీలు మోసం చేశాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం మాటకు కట్టుబడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిందన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, పాక్స్ డైరెక్టర్ లక్ష్మయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ లు గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్



గౌడ్, మాజీ ఎంపీపీ టం టం లక్ష్మయ్య, మాజీ వార్డు సభ్యులు బెండ ప్రవీణ్, సామల వేణు, రోడ్డ శ్రీనివాస్, నెల్లుట్ల శ్రీశైలం, మంగ లింగేష్, దాతరి రవి, నరసింహారెడ్డి, గోరుగంటి నరేష్, మహేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు టంటం జహంగీర్, తాళ్ల జంగయ్య,కాసుల సత్యనారాయణ, సుధాకర్, రాళ్ల బండి వెంకటేష్ గౌడ్, నారగోని మహేష్ గౌడ్, మంగ అశోక్, పంజాల శ్రీనివాస్ గౌడ్ కాసుల రఘునందన్ గౌడ్, ఎండి మోయిన్, పొట్ట వెంకటేష్, యువజన నాయకులు పంజాల వేణు గౌడ్, వేణు గౌడ్, సాయి గౌడ్ పొట్ట శరత్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా పూర్వ విద్యార్థులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 12*



అకాల మరణంతో కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయిన తమ స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు తోలి స్నేహితులు. నార్కట్పల్లి జడ్పీహెచ్ఎస్ 1989-90 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు తమ స్నేహితుడు పట్టణ కేంద్రానికి చెందిన యనమల్ల శ్రీనివాస్ అకాల మరణం చెందడంతో సహచర మిత్రులు స్పందించి వారి కుటుంబానికి అండగా నిలువాలని సంకల్పంతో శనివారం తామంతా కలిసి పోగు చేసిన రూ. 61 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడంతో పాటు వారి కుటుంబానికి ఎల్లవేళలాఅండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్యా, జె వెంకటేశ్వర్లు, పూల రజనీకాంత్, షణ్ముఖ చారి, బక్కులు, శ్రీనివాస్, వి. యాదగిరి, జి. కుమార్, జి. శ్రీనివాస్ చారి, డి. నారాయణ, ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సమక్షంలో అందుగుల సైదులు పుట్టినరోజు వేడుకలు

*దేవరకొండ, జులై 12, ప్రభాతవార్త:*

చందంపేట మండలం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అందుగుల సైదులు పుట్టినరోజు సందర్భంగా శనివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ను పట్టణంలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి సైదులుకు జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తులసి రామ్, ఎర్ర యాదగిరి, తరి గోవర్ధన్, చాట్ల ప్రశాంత్, దర్శనం శివ, మోహన్ కృష్ణ, కొమ్ము ఉదయ్, లక్ష్మణ్, శంకర్ తదితరులు ఉన్నారు,

## ఘనంగా గోరింటాకు పండుగ

*నల్లగొండ, ప్రభాతవార్త జూలై 12*

ఆషాఢ మాసంసందర్భంగా గోరింటాకు పండుగను పట్టణంలోని ఓల్డ్ వీటి కాలనీ మహిళలు అమితంగా ఇష్టపడే గోరింటాకు వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈకార్య క్రమంలో వార్డు లోని మహిళలు పాల్గొని, ఆటపాటలతో, గోరింటాకు తమతమ చేతులకు అందంగా అలంకరించు కున్నారు. చాలామంది మహిళలు వివిధ ప్రాంతాల నుంచి గత మూడు రోజులుగా సేకరించిన ఆకును వలిచి గ్రైండ్ చేసి ముందుగా తయారు చేశారు. కార్యక్రమంలో వనమ్మ, శోభా, ఉమా, రూప, సరిత, విజయ, సునీత, మంజుల, వినోద,సంతోషి, నీరజ, సుధా తదితరులు పాల్గొన్నారు.

## 9వ సారి అన్నదానంచేసిన నాగరాజు

*నార్కెట్ పల్లి,ప్రభాతవార్త జూలై 12*



పరోపకారమే పరమావధిగా నిరుపేదలకు అనాథలకు కడుపునిండా అన్నదానం చేయడం కంటే మిన్న మరేద లేదని నమ్మి నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని నిత్యం అన్నదానం చేస్తున్న మనం సంస్థ ద్వారా 9వ సారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు పోలగోని నాగరాజు. శనివారం నాగరాజు తన తల్లి దండ్రులు పొలగోని పెద్దులు బుచ్చమ్మల జ్ఞాపకార్థంగా 9వ సారి ఈ సంస్థ లో అన్నదానం చేపించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఈ బిజీ ప్రపంచంలో ప్రతిరోజు ఉరుకులాటే, ఇలా నేలకు ఒక్కసారి 100మంది నిరుపేదల ఆకలి తీర్చే సేవకున్ని అయితున్నందు ఎంతో సంతోషిస్తున్నానని, ఇలా దానం చేయడం మన గెలుపుకు నాంది అవుతుంది అని నమ్ముతున్నానని అన్నారు. మనం అందరం ప్రతి కార్యానికి నిరుపేదలకు, ఇతరుల కడుపు నిండేలా కార్యక్రమం చేపట్టాలి అని కోరుకుటున్నానని అన్నారు. ఇంతటి అవకాశాన్ని అందరికీ కల్పిస్తున్న మనం సంస్థ వ్యవస్థాపకులు ధైద నాగరాజును అభినందించారు.

## 42 శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో బీసీలకు కాంగ్రెస్ మోసం

*దేవరకొండ, జులై 12, ప్రభాతవార్త*

: రాష్ట్రంలో బీసీల మనోభావాలు దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తూ 42 శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో మోసం చేస్తుందని జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మండిపడ్డారు. శనివారం పట్టణంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్నప్పటికీ ఆ బిల్లుపై ఏమి తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఏంటని ప్రశ్నించారు. బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం కోసం ఆర్డినెన్స్ ను తీసుకు వస్తున్నట్టు ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహార శైలి పై పలు అనుమానాలు కలుగుతున్నాయని, ఇందులో ద్రోహంతో కూడిన కుట్ర కనిపిస్తుందని, వచ్చే ఎన్నికలలో బీసీల ఓట్లు కొల్లగొట్టేందుకే ఈ రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల ఓట్లను దండుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై ఆర్డినెన్స్ నాటకం మొదలు పెట్టిందని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బిసి డిక్లరేషన్ అమలు చేస్తామని వెల్లడించి, 20 నెలలు కాలయాపన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రపతి ఆమోదానికి పంపడం జరిగిందని, ఇప్పుడు కొత్తగా ఆర్డినెన్స్ పేరుతో మరో మోసానికి తెరలేపిందని ఆరోపించారు. గతంలో మహారాష్ట్ర, బీహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్ పెంచాలని చూస్తే కోర్టులు కొట్టివేసిన విషయం ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, జాతీయస్థాయిలో ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పటికీ బీసీ బిల్లు విషయంలో కేంద్రంపై ఒత్తిడి తీసుకురాలేదని విమర్శించారు. అన్ని తెలిసి కూడా బీసీలకు ద్రోహం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఖండిస్తున్నామన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో ఈ ప్రభుత్వం మోసానికి పాల్పడుతుందని, అసెంబ్లీలో పెట్టిన బీసీ బిల్లులను గవర్నర్ ద్వారా ఢిల్లీకి పంపారని, ప్రస్తుతం అది కేంద్రం వద్ద ఉన్నదని , ఈ నేపథ్యంలో ఇప్పుడు దానిని కాదని, ఆర్డినెన్స్ తీసుకురావడ మేమిటని ,బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉండగా రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం తెచ్చే ఆర్డినెన్స్ పై గవర్నర్ సంతకం పెడతారా ప్రశ్నించారు. గతంలో మహారాష్ట్ర , బీహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో కూడా ఇలాగే జీవో జారీ చేస్తే అవి కోర్టులో నిలబడలేదని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో బీసీలను ఆకర్షించేందుకు తాత్కాలికంగా తీసుకొచ్చే ఈ విధమైన ఆర్డినెన్స్ కోర్టులో నిలబడవని అభిప్రాయపడ్డారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని, లేనిపక్షంలో గతంలో అధికారంలోకి రావడానికి బీసీలు ఏ విధంగా కృషి చేశారో ఇప్పుడు దూరం చేయడానికి అలాగే బీసీ సమాజం మొత్తం ముందుకు వెళుతుందన్నారు. రేవంత్ సర్కార్ కు కనీస ఇంకిత జ్ఞానం లేదని, బీసీల జీవితాలతో చెలగాటం ఆడుతూ వారిని రాజకీయ అస్త్రాలుగా మార్చుకునే ప్రయత్నం చేస్తుందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల లో వివిధ కులాలకు సంబంధించిన గుణంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదని రవీంద్ర కుమార్ నిలదీశారు. రిజర్వేషన్లు కల్పించేందుకు ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఏ కులానికి సంబంధించిన జనాభా ఎంత ఉందని లెక్కలు తేలిస్తే న్యాయస్థానాలలో వాదన నిలబడే అవకాశం ఉందని చెప్పారు. కులాలకు సంబంధించిన జనాభా ప్రామాణిక గుణంకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాదన నిలబడే అవకాశం ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ బాధ్యతలను ఎందుకు సరిగా నిర్వర్తించలేదన్నారు. బీసీ రిజర్వేషన్ పై ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లు ఆపితే, అప్పుడు బిఆర్ఎస్ ను బదనాం చేయాలని దురుద్దేశంతోనే రేవంత్ రెడ్డి ఈ ఆర్డినెన్స్ నిర్ణయం తీసుకున్నారని మండిపడ్డారు.

## మంత్రి అనుచరుల ఆగడాల పరాకాష్ట కరుణాకర్ ఆత్మహత్యయత్నం..

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య

నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 12 : నల్లగొండ మున్సిపాలిటీలో చిన్న చిన్న కారణాలు చూపిస్తూ ఔట్సోర్సింగ్ కార్మికులను తొలగించి వేధింపులకు గురి చేస్తున్న మంత్రి అనుచరులు మున్సిపల్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్టర్ల ఆగడాలకు పరాకాష్ట ఔట్సోర్సింగ్ ఉద్యోగి కరుణాకర్ ఆత్మహత్య ప్రయత్నం అని మాజీ కౌన్సిలర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, అన్నారు. శనివారం సుందరయ్య భవన్ లో మున్సిపల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగి మంత్రి ఇంటి ముందు ఆత్మహత్నం ఘటనపై వారు విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సందర్భంలో చిన్న చిన్న కారణాలు చూపిస్తూ పనుల నుండి ఆపుతూ నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పించుకోవడం, పనుల నుండి తొలగించడం, లక్షల రూపాయలు వసూలు చేస్తూ కొత్తవారిని పనిలో పెట్టుకోవడం నలగొండ మున్సిపాలిటీలో నిత్య కృత్యమైందని అన్నారు. కరుణాకరు మాత్రమే కాదు ఇంకా అనేకమంది అక్రమంగా తొలగింపబడి కాంట్రాక్టర్ల చుట్టూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. కార్మికులను తొలగించిన సందర్భాలలో మంత్రి అనుచరులను కలిసిన పనిలో పెట్టుకోకపోవడం, మునిసిపల్ కార్యాలయంలో కరుణాకర్ భార్య ఔట్సోర్సింగ్ పద్ధతి లో స్వీపర్ గా చేస్తున్న ఆమెకు అతి తక్కువ వేతనం 8 వేలు మాత్రమే ఇస్తున్నారు. ఆమెను కూడా ఈనెలలో తొలగించారు . కాంట్రాక్టర్ల వేధింపులు, అధికారుల నిరక్ష్యం మూలంగా విసుగు చెంది కుటుంబాన్ని పోషించలేని స్థితిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు తప్ప వేరే దురుద్దేశం లేదని అన్నారు. సమగ్ర విచారణ జరిపి కరుణాకర్ ను వేధింపులకు గురిచేసిన కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలని అక్రమంగా తొలగించిన కార్మికుల అందరిని తిరిగి విధులకు తీసుకొని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని యడల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్ సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, పట్టణ నాయకులు కోట్ల అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికల్లో మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించాలి

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 12 ప్రభాతవార్త*

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మైనార్టీలకు సముచిత ప్రాధాన్యత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మహ్మద్ రహీం షరీఫ్ అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ స్వర్గీయ వైఎస్ఆర్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు అన్ని రంగాల్లో సముచిత ప్రాధాన్యత కల్పించారన్నారు. ప్రాధాన్యత కల్పించి సర్పంచు, ఎంపిటిసి, జెడ్పీటిసి పదవులను కట్టబెట్టాలన్నారు.

# భూభారతిలో తప్పిదాలకు తావు లేకుండా సమస్యలను పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

రామన్నపేట, జూలై 12 ప్రభాతవార్త

అరవింద సదస్సులో భూభారతి విషయంలో వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా త్వరితగతన పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం వాటిని పరిష్కరించడానికి తగు సూచనలు సలహాలు అందించారు. వచ్చిన ప్రతి దరఖాస్తులు భూభారతిలో తప్పక నమోదు చేయాలని, దరఖాస్తులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి



చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి సమస్యలను పెండింగ్ లేకుండా డిస్పాచ్ చేయాలన్నారు. ఆయన వెంట తాసిల్దార్ లాల్ బహుదూర్ తాసిల్దార్ సిబ్బంది ఉన్నారు.

# పెట్టుబడి డబ్బు రెట్టింపు అంటూ సోషల్ మీడియాలో ప్రముఖుల నకిలీ వీడియోస్.

సూర్యాపేట జూలై 12 ప్రభాతవార్త:

ప్రస్తుత సమాజంలో సాంకేతికత బాగా అభివృద్ధి చెందినది, ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ తో కూడిన అత్యాధునిక మొబైల్స్ అందుబాటులో ఉంటున్నాయి, ప్రజల ఆశను, అవసరాలను, అవగాహన లోపాన్ని అవకాశంగా చేసుకుని కొత్త తరహాలో సైబర్ మోసగాళ్ళు ప్రజలను మోసం చేస్తూ డబ్బులు దోసేచేస్తున్నారు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి ప్రముఖ వ్యక్తుల, ప్రజా ఆదరణ పొందిన వ్యక్తుల యొక్క నకిలీ వీడియోస్ సృష్టించి సైబర్ మోసగాళ్ళు ప్రజలను ఆర్థిక మోసాలకు గురి చేస్తున్నారు అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ గారు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సృష్టించిన నకిలీ వీడియోస్ సోషల్ మీడియాలో అనగా ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, పబ్లిక్ యాప్ ఇలా రకరకాల సోషల్ మీడియా యాప్ ల నందు వైరల్



చేస్తున్నారు. ప్రజా ఆదరణ పొందిన రాజకీయ, సినీ ప్రముఖుల, క్రీడాకారుల, ఉన్నత స్థాయిలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగుల, కేంద్ర సర్వీస్ లో ఉన్న ఉద్యోగుల, ప్రముఖ సంస్థల చైర్మెన్ ల, సామాజిక సేవలో ఉన్న వ్యక్తుల యొక్క వీడియోలను సృష్టించి ప్రభుత్వ పతకాలు, మ్యుచువల్ ఫండ్స్, బ్యాంకింగ్ రంగాలు, ఫిక్షడ్ డిపాజిట్, ఆన్లైన్ ట్రేడింగ్, షేర్స్ కొనడం మొదలగు వాటిలో డబ్బులు పెట్టుబడి పెట్టగా వారం రోజుల్లో అవి రెట్టింపు అవుతాయి, మంచి లాభం వస్తాయి అని మీరు పెట్టుబడులు పెట్టి లాభాలు పొందండి అని వీడియోలు, సృష్టించబడుతున్నాయి. వీటిని చూసిన చాలామంది అమాయక ప్రజలు అత్యాశకు పోయి పెట్టుబడులు పెట్టీ ఆర్థికంగా నష్టపోతున్నారు అని ఎస్పీ గారు తెలిపారు. ఇలాంటి వీడియోలు నుండి ప్రజలు అప్రమత్తంగా ఉంది ఎవరు ఆర్థిక మోసాలకు గురి కావొద్దు అని కోరారు.

# మండల ఇంటిగ్రెటెడ్ కార్యాలయాలకు శంకుస్థాపన చేసిన మంత్రులు

మాడుగుల పల్లి, జులై 12ప్రభాతవార్త



మండలం లో నూతనంగా నిర్మించిన మండల స్థాయి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల సముదాయ భవనాన్ని, గ్రామ పంచాయతీ భవనాన్ని శనివారం నాడు, రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమం లో భాగంగా వారి వెంట నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాడుగులపల్లి లో కనీసం పది సంవత్సరాలు పరిపాలించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం, ఒక గ్రామ పంచాయితీ



కార్యాలయాన్ని, మండల స్థాయి కార్యాలయాలైన, ఎమ్మార్వో, ఎం పి డి ఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్మాణం చేపట్టలేదని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో, ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లో టెండర్లు పిలిచి భవన నిర్మాణాన్ని పూర్తి చేశామని, త్వరలో నే, ఇంటిగ్రెటెడ్ భవనాల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు, అధికారులకు ప్రభుత్వ భవనాలను అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి తెచ్చే బాధ్యత తమదే అని మాట్లాడారు. కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎమ్మార్వో సురేష్ కుమార్, ఎం పి డి ఓ తిరుమల స్వామి, ఎం ఈ ఓ సి ఎచ్ వెంకటమ్మ, పంచాయతీ రాజ్, డి ఈ, ఏ ఈ లు, ఆర్ అండ్ బి, డి ఈ, ఏ ఈ లు, వాటర్ డిపార్ట్మెంట్ అధికారులు, పశు విద్యాధికారులు, వ్యవసాయాధికారులు, అంగన్వాడీ లు, ఆశ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# నెదర్లాండ్ సహకారంతో పెట్టిన డి ఫ్లోరినేషన్ వాటర్ ప్లాంట్ ను తొలగించాలి

నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 12

మండల పరిధిలోని పోతినేని పల్లె గ్రామంలో గత 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసినటువంటి డిఫ్లొరినేషన్ వాటర్ ప్లాంట్ ను తొలగించాలని సామాజిక ఉద్యమకారుడు అక్షర వెలుగు సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు భీంపాక సైదులు అన్నారు. మాదయడవల్లి, పోతినేనిపల్లి గ్రామాల్లో గల ఫ్లోరైడ్ వాటర్ సమస్యను దృష్టిలో పెట్టుకుని గత 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసినటువంటి డి ఫ్లోరినేషన్ వాటర్ ప్లాంట్ను పోతినేనిపల్లె గ్రామంలో ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం ఆ ప్లాంట్ నిరుపయోగంలో ఉన్నది. అట్టి ప్లాంట్ను తొలగించి ఆ ప్లాంటు ఉన్నటువంటి భూమిని ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవాలని అక్షర వెలుగు సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు భీంపాక సైదులు ఒక ప్రకటనలో కోరారు.

# స్వర్ణగిరి దేవాలయంలో నేడు గిరి ప్రదక్షణ ఉత్సవాలు

## స్వామివారి సేవలో పాల్గొనె భక్తులు సంప్రదాయ దుస్తులలో రావాలి



భువనగిరి రూరల్ జూలై 12 ప్రభాతవార్త:

శ్రావణ నక్షత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా ఆదివారం స్వర్ణగిరి దేవాలయంలో గిరి ప్రదక్షణ కార్యక్రమం ఉన్నందున ఆలయ సేవలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని10 నుండి 20 మంది వరకు ఒకే రకమైన సాంప్రదాయ దుస్తులు ధరించి ఒకే గ్రూపు గా రావాలని ఆలయ అర్చకులు తెలిపారు. మహిళలందరు సమయపాలన పాటించి కోలాటాలతో గిరి ప్రదక్షణలో పాల్గొనవలసిందిగా కోరారు. చిన్నపిల్లల ప్రదర్శనలో భాగంగా శ్రీకృష్ణుడి వేషం, శ్రీరాముడి వేషం, శ్రీ వెంకటేశ్వర స్వామి వేషం, సత్యభామల వేషం వేయాలనుకునేవారు వేషాధారణతో స్వర్ణగిరి దేవాలయానికి చేరుకొని ప్రదర్శనలో పాల్గొనాలని అన్నారు. నేరుగా స్వామి వారి పాదాల వద్దకు విచ్చేసే భక్తులందరూ సాంప్రదాయ దుస్తుల్లో వచ్చి స్వామివారి దర్శనం చేసుకుని అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. భక్తులందరికీ తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు.

# ఘనంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు



మేళ్లచెరువు జూలై 12 ప్రభాతవార్త

శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ ంలో, ప్రియానగర్లో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, అభిషేకములు, మంగళ హార తులు, పల్లకీ సేవలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్కు మారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# తేటర్‌పల్లి అంగాన్వాడీ కేంద్రంలో ఘోర నిర్లక్ష్యం

### తప్పిపోయి రోడ్డుపైకి వచ్చిన చిన్నారి

### ...సిబ్బంది నిర్లక్ష్య వైఖరి

*గట్టుప్పల్,12జూలై,ప్రభాతవార్త:*

తేరట్‌పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా చిన్నారులు రోడ్లపైకి వస్తున్నదుస్థితి చోటు చేసుకుంటుంది. ఒక చిన్నారి తప్పిపోయి రోడ్డుమీదికి వచ్చినా చూసుకోకుండా ఉండటం అంగన్వాడీ సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనమని తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేశారు. పాఠశాల సమీపంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో గత కొన్ని రోజులుగా చిన్నారులు నడిరోడ్డుపై ఆడుకొంటూ కనిపించడం, కనీస భద్రత ఏర్పాట్లు





లేకపోవడం పట్ల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆంధోళనకు దారితీసింది. అంగన్వాడీ సిబ్బందిపట్ల చిన్నారి తండ్రి కట్ట శ్రీశైలం ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారులపై శారీరక ఒత్తిడి, బలవంతపు ప్రవర్తన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఆయా పిల్లలను కొట్టి అంగన్వాడీ కేంద్రానికి తీసుకెళుతుందని ఆరోపించారు. ఇది సరైన పద్ధతి కాదని, అలా చేయడంవల్ల వారి మనసుమీద ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలిసినవారి అర్ధమవుతుందని, పిల్లలపట్ల ప్రేమతో ప్రవర్తించాలికానీ ఇలా చేయడం తగదని ఆయన అన్నారు. ఈ పరిస్థితులపై అధికారులు తక్షణం స్పందించాలని, సంబందిత ఐసిడిఎస్, చిన్నారుల సంక్షేమశాఖ అధికారులు జోక్యం చేసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇలాంటి నిర్లక్షం కొనసాగితే ముందు ముందు పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని, ఇప్పటికైనా సిబ్బందిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## సూదా భద్రమ్మకు నాయకుల నివాళులు



*తల్లాడ, జులై 12, ప్రభాతవార్త*

ఇటీవల మృతిచెందిన తల్లాడ మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన సూదా భద్రమ్మ దశదిన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమా నికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీర మోహనరెడ్డి, కోసూరి వెంకట నరసింహారావు, ముమ్వా మురళీధర్ రావు, జివిఆర్, శనక్కాయల సత్యనారాయణ, గోపిశెట్టి నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

## సాగునీటికోసం రైతన్న ఆందోళన



*జనగామటౌన్, జూలై 12 ప్రభాతవార్త :*

సాగునీటికోసం అన్నదాతలు రోడ్డెక్కిన సంఘటన జనగామ జిల్లాలో నెలకొంది. శనివారం ఉదయం జనగామ-వడ్లకొండ బైపాస్‌వద్ద ప్రధాన రహదారిపై రైతులు ధర్నాచేపట్టారు. ఈసందర్భంగా ఎండిపోతున్న తమ పంట పొలాలకు బొమ్మకూరు రిజర్వాయర్‌నుంచి పొలాలకు వెంటనే సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్‌చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని తమ సమస్యను పరిష్కరించాలని రైతులు నినాదాలు చేశారు. ఈసంఘటనతో ఆ రహదారిపై గంటపాటు ఎక్కడివాహనాలు అక్కడే నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. రైతుల ధర్నా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరింపచేస్తామని వారనికోరడంతో రైతులు ధర్నాను విరపమింపచేశారు.

## కాంగ్రెస్‌తోనే బడుగు బలహీనవర్గాల అభివృద్ధి

*నర్మెట, జూలై 12 ప్రభాతవార్త :*

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని, సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలతో దేశంలోనే ఆయన ఆదర్శంగా నిలిచారని డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో శనివారం అనారోగ్యంతో చికిత్స పొందిన కన్నబోయిన గూడెం చెందిన ఉచ్చంతల మమత కు రూ.60వేలు, ఆగపేటకు చెందిన మెరుగు శేఖర్‌కు రూ.60వేల విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందుబి మోగించాలని, ఆ దిశగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు.

## దొడ్డ పాడే మోసిన సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



*చిలుకూరు జులై 12 ప్రభాతవార్త*

చ్తిలుకూరు గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి దొడ్డ నారాయణరావు మృతి సిపిఐ కి తీరని లోటని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు చిలుకూరులో దొడ్డ నారాయణరావు అంత్యక్రియలకు శనివారం ఆయన హాజరయ్యారు. పాడే మోసి వీడ్కోలు పలికారు దొడ్డ నారాయణరావుతో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించినట్లయితే వ్యాధులు దరిచేరవు

### జిల్లా వ్యాధి నిరోధక టీకాల, లాజిస్టిక్ మేనేజర్ వెంకటరమణ

*తల్లాడ, జులై 12, ప్రభాతవార్త*

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వ్యాధి నిరోధక టీకాల నిల్వ



కేంద్రాన్ని, మల్సూరు తండా గ్రామంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని శనివారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల, లాజిస్టిక్ మేనేజర్ వెంకటరమణ పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో గర్భిణీ స్త్రీలకు, ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వేయించినట్లయితే వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చునని అన్నారు. ప్రస్తుతం పిల్లలకు 12 రకాల వ్యాధులు రాకుండా టీకాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని తల్లిదండ్రులందరూ సకాలంలో పిల్లలకు ఇప్పించినట్లయితే పిల్లలలో క్షయ, పోలియో, డిఫ్తీరియా, కంఠ సర్పి, నీళ్ల విరోచనాలు ,హెపటైటిస్ తట్టు వ్యాధి మొదలగు వ్యాధులు రాకుండా అరికట్టవచ్చునని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం స్టాప్ డయేరియా కార్యక్రమం నడుస్తుందని ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలలో వచ్చే డయేరియా వ్యాధిని మన ఇంటి వద్ద లభించే నిమ్మరసం, మజ్జిగ, గంజి మొదలైన ద్రావణాలతో అరికట్టవచ్చునని, ఒకవేళ తగ్గకపోతే ఓఆర్ఎస్, జింకు మాత్రలను వేసుకొన్నట్లయితే పిల్లలలో డయేరియా వ్యాధి తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ పెద్ద పుల్లయ్య, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు శిరీష, శ్రావణ సంధ్య, ఆశా కార్యకర్త సరోజినీ పాల్గొన్నారు.

## నలుగురు పేకాటరాయుళ్లు అరెస్టు



*చింతపల్లి,12జూలై,ప్రభాతవార్త:*

గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారులో గుట్టుచప్పుడు కాకుండా నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా, విషయం తెలుసుకున్న చింతపల్లి పోలీసులు శనివారం పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి అట్టి వ్యక్తులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారివద్దనుండి 2 మోటార్ సైకిల్స్, 4 సెల్‌ఫోన్‌లు, 10,500 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని వ్యక్తులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## కురుమసంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు



*గట్టుప్పల్,12జూలై,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండల కేంద్రంలో కురుమ యాదవ సంఘం భవన నిర్మాణానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రూ.5 లక్షల నిధులు మంజూరు చేసినట్లు సంఘం అధ్యక్షుడు కుండే సత్తయ్య శనివారం తెలిపారు. ఈ భవన నిర్మాణంద్వారా స్థానిక యాదవ సంఘ సభ్యులకు సమావేశాలు, అభివృద్ధి, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు ఎంతో దోహదన పడుతుందని నేతలు అభిప్రాయపడ్డారు. నిధుల మంజూరుకు సహకరించిన డిసిసి ఉపాధ్యక్షుడు దండు యాదగిరిరెడ్డికి ఈ సందర్భంగా కురుమ సంఘంనాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కుండే సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కుండే చంద్రయ్య, శంకర్, కుండే రాజు, మందుల నరేష్, మురళి, శ్రీశైలం, లింగస్వామి, బాలయ్య, నర్సింహ, మందుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## వెల్మకన్నె గ్రామంలో ప్రజలకు ఊరట

### ...స్వంత నిధులతో బోర్లు వేయించిన ఎమ్మెల్యే

*గట్టుప్పల్,12జూలై,ప్రభాతవార్త:*



మండలంలోని వెల్మకన్నె గ్రామంలో నీటి కొరత ఉందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వెంటనే స్పందించి గ్రామ ప్రజల సమస్యను నిశితంగా పరిశీలించి తన స్వంత నిధులతో బోర్డు వేయించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామాభివృద్ధిపట్ల నిరంతరం కృషి చేస్తూ, ప్రజల అవసరాలను ముందుగానే గుర్తిస్తూ వారి సమస్యలు పరిష్కరించడంలో నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే సేవలు ప్రశంసనీయమని తెలిపారు. బోర్లు వేయించడంతో నీరు అంది గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.